ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం **

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
7—1—1980
ANDHRAPATRIKA
Regd H/VJ No 49

సంపుటం : 66
సంచిక : 276
పుటలు : 16
వెల : 30 పైసలు

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

అమృతాంజన్
గ్రైప్ మిక్స్చర్

# ఇందిరా కాంగ్రెస్ విజయదుందుభి

## ఇప్పటికి 40 స్థానాలలో 28 కైవసం: మరో 56 నియోజక వర్గాలలో పూర్తి ఆధిక్యత

### కర్నాటక, గుజరాత్, ఒరిస్సాలలో ప్రత్యర్థుల ఘోర పరాజయం: హెచ్.ఎం.పటేల్ ఓటమి; వాజ్‌పేయి విజయం

న్యూఢిల్లీ, జనవరి 6:

లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో నేటి రాత్రి 12 గంటల వరకు ఫలితాలు వెలువడిన 40 స్థానాలలో ఇందిరా కాంగ్రెస్ 28 స్థానాలను గెలుచుకొని తన జైత్రయాత్రను సాగిస్తోంది. పది రాష్ట్రాలలో 56 ఇతర నియోజకవర్గాలలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు ఆధిక్యతలో వున్నారు.

ఇంతవరకు సి. పి. ఎం. 2 స్థానాలను, సి. పి. ఐ. 2 స్థానాలను, కాంగ్రెస్ (యు) 2స్థానాలు, జనతా 2 స్థానాలు ఇతరపార్టీలు 4స్థానాలను గెలుచుకొన్నారు. వీటిలో ముస్లింలీగ్ 2 స్థానాలను, కేరళ కాంగ్రెస్ (మణివర్గం) ఒక స్థానాన్ని, జమ్మూ కాశ్మీర్ జాతీయ మహాసభ 1 స్థానాన్ని గెలుచుకున్నాయి. ఓడిపోయిన ప్రముఖులలో హోంమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ వున్నారు. మాజీ విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పేయీ ఢిల్లీనుంచి గెలుపొందారు.

కర్నాటకలో ఫలితాలువెలువడిన 5 స్థానాలనూ ఇందిరా కాంగ్రెసు కైవసం చేసుకున్నది. కాంగ్రెసు [యు] అభ్యర్థుడు శ్రీ దేవరాజ్ అర్స్ తన సొంతరాష్ట్రంలోనూ పరాజయం ఎదుర్కొంటున్నారు. కర్నాటక నుంచి గెలుపొందిన ఇందిరా కాంగ్రెస్ ప్రముఖులలో శ్రీ ఎస్. హెచ్. మొహిసిన్, శ్రీ బి. శంకరానంద్ వున్నారు.

కేరళ నుంచి లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికలలో మార్క్సిస్టుల ఆధ్వర్యంలో గల వామపక్షాలు రెండు గట్టి దెబ్బలు తగిలాయి. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోవిందన్‌నాయర్, ఆర్.పి.యస్. నాయకుడు శ్రీ ఎస్. కృష్ణకుంథర్‌నాయర్ కాంగ్రెస్ [ఐ అభ్యర్థుల చేతిలో పరాజయం పొందారు.

అతి స్వల్పకాలం మాత్రమే అధికారంలో ఉన్న కోయా మంత్రివర్గంలో పనిచేసిన శ్రీ నీలలోహిత దాసన్‌నాయర్ కాంగ్రెస్(ఐ) అభ్యర్థిగా పోటీచేసి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యం. ఎస్. గోవిందన్ నాయర్‌పై 89వేల మెజారిటీతో వోడించారు,

క్విలాన్ నియోజక వర్గంలో రెడ్ యూనియన్ నాయకుడు కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ టి. కె. నాయర్ శ్రీ కంథన్ నాయర్‌ను 35 వేల వోట్ల మెజారిటీతో వోడించారు.

కాని కాంగ్రెసు [ఐ] సి.పి.ఐ. అభ్యర్థుడు శ్రీ కె. యం. చండ్ కేరళ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సవుదూదాసన్ చేతిలో వోడిపోయారు.

### హెచ్. ఎం. పటేల్ ఓటమి

శబరకాంత నియోజకవర్గం నుండి జనతా అభ్యర్థిగా పోటీ చేసిన కేంద్ర మాజీ హోం మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ వోడిపోయారు. కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ సంకూభాయ్ పటేల్ అయనపై 79,299 వోట్ల మెజారిటీలో గెలుపొందారు.

### తిరువాంధ్రంలో కాంగ్రెసు(ఐ) గెలుపు

తిరువాంధ్రం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ ఎ. నీలలోహితదాసన్ నాడార్ తన సమీప కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యం. ఎస్. గోవిందన్ నాయర్‌ను 79 వేల వోట్ల మెజారిటీతో వోడించారు.

### చిరయంకిల్‌లో కాంగ్రెసు [ఐ] గెలుపు

చిరయంకిల్ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ ఎ. ఎ. రహీం తన సమీప కాంగ్రెసు [యు] అభ్యర్థి శ్రీ వయలార్‌రవిని వోడించి విజయం సాధించారు.

### పొన్నానిలో ముస్లింలీగు విజయం

పొన్నాని లోక్‌సభ నియోజక వర్గంలో ముస్లింలీగు అభ్యర్థి శ్రీ బి.ఎం. బషీర్ తన సమీప కాంగ్రెసు [యు] అభ్యర్థి శ్రీ వయలార్‌రవిని 50 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

### అదూర్‌లో కమ్యూనిస్టు గెలుపు

అదూర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి.కె. కొండియన్ ఎన్నికయ్యారు.

### మంజేరిలో ముస్లింలీగ్ గెలుపు

మంజేరి లోక్‌సభ నియోజకవర్గం నుండి ఇండియన్ ముస్లింలీగ్ అభ్యర్థుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్‌సేట్ తిరిగి ఎన్నికయారు.

వోటింగ్ వివరాలు ఇంకా అందలేదు.

### బొంబాయిలో

దక్షిణ మధ్య బొంబాయి నియోజకవర్గంలో కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి న్యాయమూర్తి శ్రీ ఆర్. ఆర్. భోలే లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన ఈశ సమీప ప్రత్యర్థి అయిన ఆర్. పి. ఐ. కామ్రేడ్ అభ్యర్థి శ్రీ బి సి. కాంబ్లేను 26 వేలకు పైగా వోట్ల తేడాతో వోడించారు.

## ఆనందోత్సాహాలు

న్యూఢిల్లీ, జనవరి 6: మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నివాస భవనంవద్ద నేడు ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఇందిరా కాంగ్రెసు అత్యధిక మెజారిటీ స్థానాలు గెలుచుకోగల సూచనలు కనబడడంతో 12, వెల్లింగ్టన్‌వద్ద ఆనందం వెల్లివిరుస్తున్నది.

తన మనుమడు రాహుల్, ప్రియంకాలతో శ్రీమతి గాంధి విశ్రాంతిగా కూర్చుని ఎన్నికల ఫలితాలు వింటున్నారు. టి.వి, రేడియో నివేదికలను ఆలకిస్తున్నారు.

అయితే ఆమె ఫలితాలపై వెంటనే ఏమీ వ్యాఖ్యానం చేయలేదు. ఆమె రేపు వ్యాఖ్యానం చేస్తారని ఆమె పార్టీ ప్రతినిధి ఒకరుచెప్పారు.

ఆమె నివాస భవనం వెలుపల ప్రజలు గుంపులు గుంపులుగా చేరి ఆనందంతో నృత్యం చేస్తూన్నారు. కొందరు ఆమెను అభినందించడానికి వచ్చారు. శ్రీమతి ఇందిరాగాంధి బయటకు వచ్చి వారికి కృతజ్ఞత తెలిపింది.

## శాంతిబద్రతల పునరుద్ధరణ మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం: శ్రీమతి గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 6 : ఎన్నికల అనంతరం శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లయితే దేశంలో శాంతి భద్రతలను కాపాడి, ప్రజలకు రక్షణ కల్పించడం ఆమె మొట్టమొదటి బాధ్యత అవుతుంది.

ఇక్కడ పి. టి. ఐ. విలేఖరితో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధి దేశంలో ధరల పెరుగుదలను అదుపు చేయడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం తాము చేపట్టే కార్యక్రమాలలో ద్వితీయ స్థానంలో ఉంటాయని తెలియజేశారు.

శాంతి, భద్రతల పరిరక్షణ, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే కార్యక్రమాలు ఒకేసారి చేపట్టబడతాయని ఆమె అన్నారు.

## పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీ వాజపేయి కాంగ్రెసు (ఐ) కూటమికి పూర్తి మెజారిటీ గెలుపు

న్యూఢిల్లీ, జనవరి 6 : మాజీ విదేశాంగ మంత్రి జనతా అభ్యర్థి శ్రీ అటల్ బిహారీ వాజపేయి న్యూఢిల్లీ నియోజక వర్గంనుండి తన సమీప కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ సి. ఎం. స్టీఫెన్‌పై నాలుగవేల వోట్ల మెజారిటీలో గెలుపొందారు.

రద్దు అయిన లోక్‌సభలో శ్రీ స్టీఫెన్ కాంగ్రెసు [ఐ] ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరించారు.

పుదుచ్చేరి, జనవరి 6 : 30 స్థానాలుగల పుదుచ్చేరి శాసనసభకు జరిగిన ఎన్నికలలో డి. ఎం. కె. — కాంగ్రెస్ (ఐ) — ముస్లింలీగ్ సంఘటన 16స్థానాలను గెలుచుకొని పూర్తి మెజారిటీని సంపాదించింది.

ఎంబళం, త్రిభువనిస్థానాలు కాంగ్రెస్[ఐ]కి రాగా నెల్లితోపే, కోచేరి స్థానాలు డి. ఎం. కె. గెలుచుకొన్నది.

ఇదివరలో ఈ నాలుగు స్థానాలలో మూడు ఏ. ఐ. డి. ఎం. కె, ఒకటి జనతా అధీనంలో ఉండేవి. ఇప్పుడు ఆ రెండు పార్టీలు తుడుచుపెట్టుకునిపోయాయి.

నెల్లితోపే నుంచి డి. ఎం. కె అభ్యర్థి శ్రీ పి. రామలింగం ఏ ఐ. డి ఎం. కె అభ్యర్థి శ్రీ మణిమారన్‌పై 2009 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. కోచేరి నుంచి డి ఎం కె అభ్యర్థి శ్రీ పంజవర్గం 1603 వోట్ల మెజారిటీలో గెలుపొందారు. కూపే నుంచి సి. పి. ఎం. అభ్యర్థి శ్రీ కె. వి. రాఘవన్ 464 వోట్లలో గెలుపొందారు. కారికేల్ నుంచి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కుట్టియేరి ఒక్కరే అభ్యర్థి 2232 వోట్లతో వోడిందారు

పాండిచ్చేరి శాసనసభకు తిరుబువన్నై [షెడ్యు.] నియోజకవర్గం నుంచి జరిగిన ఎన్నికలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. కుప్పుసామిరాయుడే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి అన్నాడి ఎం. కె. అభ్యర్థిపై 2232 వోట్లతో వోడించారు.

అరియాంకుప్పం నియోజకవర్గం నుండి డి ఎం కె. అభ్యర్థి శ్రీ పి. సుబ్బరాయన్ పుదుచ్చేరి శాసన సభకు ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి శ్రీ ఎం. సాండురంగన్ [అన్నా డి ఎం.కె]పై 2272వోటు తేడాతో గెలుపొందారు.

అవుసాలం నియోజకవర్గం నుండి డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ సేతూవేదనాయకం శాసనసభకు ఎన్నికయ్యారు ఆయన తన సమీప ప్రత్యర్థి శ్రీ పి. ఎస్. పార్థసారథి [అన్నా డి ఎం. కె.] ని 3242 వోట్ల తేడాతో వోడించారు.

### యానాంనుండి ప్రసాదరావు నాయుడు గెలుపు

యానాం నియోజకవర్గంనుండి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ పి. శ్రీ పరశురాము వర్మప్రసాదరావు నాయుడు పుదుచ్చేరి శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయన తమ సమీప ప్రత్యర్థి శ్రీ అబ్దుల్ ఖాదర్ జీలాని మహమ్మదు (కాంగ్రెస్-ఐ)పై 268 వోట్లు తేడాతో గెలుపొందారు.

పుదుచ్చేరి శాసనసభ ఎన్నికలలో మాజీ అన్నా డి. ఎం కె. ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామస్వామి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ ఎస్. వీరరాజన్ చేతిలో 2649 వోట్ల తేడాతో వోడిపోయారు.

### నువ్వా, నేనా

బొంబాయి, జనవరి 6 దక్షిణ బొంబాయి లోక్‌సభ నియోజకవర్గం వోట్ల లెక్కింపు చాల ఆసక్తికరంగా సాగుతున్నది. కాంగ్రెసు [ఐ], జనతా అభ్యర్థులు నువ్వా—నేనా అన్నట్లు పోటీపడుతున్నారు.

నేటి రాత్రి 10 30 గంటల వరకు లెక్కించిన వోట్లలో కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ మురళీధరయోనాకకు 113611 వోట్లు రాగా జనతా అభ్యర్థి శ్రీ రతన్ రజదారు 1,13,207 వోట్లు సాధించారు.

### విద్యాసంస్థలకు 16 పరకు సెలవుల పొడిగింపు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 6 : రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ఆర్ట్సు అండ్ సైన్సు డిగ్రీ కళాశాలలు అభిమత సంతరరం 16 నెల రేపటి బడులుగా 16వ తేదీ పునః ప్రారంభంచబడతాయని అధికారిక రీత్యా తెలుపబడింది.

## కర్నాటకలో జైత్రయాత్ర

బెంగుళూరు, జనవరి 6 : ధార్వార [రూరల్] నియోజకవర్గంనుంచి మాజీ కేంద్ర మంత్రి శ్రీ ఎస్ హెచ్. మొహిసిన్ [ఇందిరా] 80 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఇక్కడకు సమాచారం అందింది.

చిక్కోడి నియోజకవర్గం నుంచి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. శంకరానంద్ గెలుపొందారు.

బీదర్ నియోజకవర్గం నుంచి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నరసింగ్ హుల్లా జనతా అభ్యర్థి శ్రీ శంకర్‌దేవ్‌పై లక్ష వోట్లకుపైగా మెజారిటీతో ఘనవిజయం సాధించారు.

మంగళూరు పార్లమెంటరీ నియోజక వర్గంలోని ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జనార్దనపూజారి గెలుపొందారు.

### లక్ష ఓట్ల మెజారిటీతో పుట్టగౌడా విజయం

బెంగుళూరు, జనవరి 6 : చిక్‌మగళూరు నియోజక వర్గం నుంచి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. ఎం. పుట్టగౌడా లక్షకుపైగా వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

## రాష్ట్రంలో 55 శాతం వరకూ ఓట్లు పోలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 6: రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాలకు ఇటీవల జరిగిన పోలింగులో 50 నుండి 55 శాతం ఓటర్లు తమ వోటు హక్కు వినియోగించుకున్నట్లు అంచనా వేసినట్లు, ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ దిల్‌సుఖ్‌రాం ఇక్కడ ఏర్పాటైన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

గుంటూరుజిల్లా తక్కెళ్లపాడులో కొంత మంది వ్యక్తులు బ్యాలెట్ పత్రాలు గల పెట్టెలను పట్టుకుపోయినట్లు శ్రీ దిల్‌సుఖ్‌రాం తెలిపారు. దుండగులు బ్యాలెట్ పెట్టెలను నాశనంచేసి వాటిని ఒక చెరువులో పడవేసినట్లు సమాచారం అందినది తక్కెళ్లపాడులోగల 5 పోలింగు స్టేషన్లలో బ్యాలెట్ పెట్టెలను, ఎన్నికల సామగ్రిని దుండగులు పట్టుకుపోయారు. పోలీసు లీగెలను రంపివేశారు.

కడపజిల్లా ఎర్రగుంట్లలో మహిళలకు ఉద్దేశించబడిన పోలింగ్‌స్టేషన్‌లోని బ్యాలెట్ పెట్టెలను దుండగులు తీసుకుపోయి ధ్వంసం చేశారు. అప్పటికి 300 మంది మహిళలు తమ వోట్లను వేశారు.

ఈ రెండు సంఘటనలను ఎన్నికల కమీషన్‌కు తెలియపరచామని అక్కడ తిరిగి పోలింగు జరిపే విషయంలో కమీషన్ నిర్ణయం తీసుకోవలసి వుంటుందని శ్రీ దిల్‌సుఖ్‌రాం వివరించారు.

ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలోని నందిగామపురం, లింగాలగ్రామాల ప్రజలు ఉగ్రవాదుల వత్తిడివల్ల పోలింగును బహిష్కరించారు.

1977 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 62శాతం వోట్లు పోలయ్యాయి. రాష్ట్రంలో పోలింగు మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, మధ్యాహ్నానికి ముమ్మరమయ్యాయి కి చేరింది.

### కొట్టాయంలో (కేరళ కాంగ్రెసు మణి) అభ్యర్థి గెలుపు

కొట్టాయం, జనవరి 6 : కొట్టాయం లోక్‌సభ స్థానాన్ని వామపక్ష ప్రజాస్వామిక ఫ్రంటు అభ్యర్థి శ్రీ స్కరియాథామస్ కేరళ కాంగ్రెస్ [మణి వర్గం] తిరిగి కైవసం చేసుకొన్నారు.

ఇక్కడ ఇంకా వేయి పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కపెట్టవలసి ఉంది. కాంగ్రెసు [ఐ] అభ్యర్థి ప్రొ. కె. ఎం. చండి పై సమీప ఆయనకు వెల వోట్ల మెజారిటీ సంపాదించారు.

### కోజికోడ్‌లో మార్క్సిస్టుఅభ్యర్థి గెలుపు

కోజికోడ్‌లో లోక్‌సభ నియోజక వర్గం నుంచి మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఇ కె ఇంటి చిదా ఎన్నికయ్యారు. ఈయనకు 13,500మెజారిటీ లభించింది.

### మధ్యప్రదేశ్‌లో (కేరళ కాంగ్రెసు మణి) అభ్యర్థి గెలుపు

మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ సుభాష్ యాదవ్ తమ సమీప ప్రత్యర్థి శ్రీ రామేశ్వర్ పాటిదార్ [జనతా]పై 48వేలకు పైగా వోట్ల మెజారిటీతో గెలుపొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## లోక్‌సభ ఎన్నికలు పూర్తి

### కొన్ని పోలింగ్ బూత్‌లలో తిరిగి పోలింగ్

న్యూఢిల్లీ, జనవరి 6 : ఏడవ లోక్‌సభకు సభ్యులను ఎన్నుకొనే కార్యక్రమం నేటి సాయంత్రంతో పూర్తి అయింది. యు.పి, హర్యానాలలో కొన్నిపోలింగ్‌బూత్‌లలో తిరిగి పోలింగ్ జరుగవలసి ఉంది.

జమ్ము—కాశ్మీర్‌లోని లడక్ నియోజక వర్గంలోనూ, హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గంలోని కొన్నిచోట్ల మంచుకురుస్తున్న కారణంగా జూన్‌లో పోలింగ్ జరుగుతుంది,

నేడు రెండవ విడత పోలింగ్‌లో 50—55 శాతం వరకు వోట్లు పోలయాయి.

అంధ్రప్రదేశ్—సికింద్రాబాద్, బీహార్—త్రిపురలో నేడు ఒక్కరోజునే పోలింగ్ పూర్తి అయింది.

### పశ్చిమ బెంగాల్‌లో 60-65 శాతం పోలింగు

కలకత్తా, జనవరి 6 : పశ్చిమబెంగాల్‌లో నేడు లోక్‌సభ 41 నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో 60—65 శాతం వోట్లు పోలయాయి. ఇక్కడ పోటీ ప్రధానంగా మార్క్సిస్టు ప్రంటుకు, కాంగ్రెస్[ఐ]కి మధ్య ఉంది.

సరాంపూర్ నియోజకవర్గంలో పోటీ చేయడానికి నామినేషను దాఖలు చేసిన లేబరు పార్టీ అభ్యర్థి శ్రీ హృషికేశ్ పైన దాడి చెందినందున పోలింగ్ ఆపివేశారు.

అన్ని నియోజక వర్గాలలోను రేపు ఉదయం ఎనిమిది గంటలకు వోట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది

1977 ఎన్నికలలోమార్క్సిస్టు, వామపక్ష ప్రంటు 29 స్థానాలు సంపాదించుకొంది.

### మధ్యప్రదేశ్‌లో ప్రశాంతంగా పోలింగ్

భూపాల్, జనవరి, 6: మధ్యప్రదేశ్ నుంచి నేడు పోలింగ్ జరిగిన 18 లోక్‌సభ నియోజకవర్గాలలో, ఒక శాసనసభ నియోజకవర్గంలో నేడు రెండవవిడత పోలింగ్ పూర్తి అయింది. 50—55 శాతం వోట్లు పోలయాయి.

జబల్పూర్— గుణనియోజక వర్గాలలో రెండు సంఘటనలు మినహా మిగతా పోలింగ్ యావత్తు ప్రశాంతంగా సాగినట్లు తెలుస్తున్నది

ఆరు నియోజకవర్గాలలో 60శాతం మేరకు పోలయినట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్‌లోని ఎటా నియోజకవర్గం లోని ఆరు బూతులలోను, కైరానాలో మూడు పోలింగ్ బూతులలోను తిరిగి పోలింగ్ జరుగుతుంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వు చేసింది.

కైరానా నియోజక వర్గం నుంచి ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ కార్య శ్రమిక నాయకురాలిని పోటీ చేస్తున్నది.

హరియాణా నియోజకవర్గాలలో నాలుగు పోలింగ్ బూత్‌లలో జనవరి పదిహేడవ తేదీ తిరిగి పోలింగ్ జరుగుతుంది.

### పశ్చిమ బెంగాల్‌లో 60-65 శాతం పోలింగు

కలకత్తా, జనవరి 6 : పశ్చిమబెంగాల్‌లో నేడు లోక్‌సభ 41 నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో 60—65 శాతం వోట్లు పోలయాయి. ఇక్కడ పోటీ ప్రధానంగా మార్క్సిస్టు ప్రంటుకు, కాంగ్రెస్[ఐ]కి మధ్య ఉంది.

సరాంపూర్ నియోజకవర్గంలో పోటీ చేయడానికి నామినేషను దాఖలు చేసిన లేబరు పార్టీ అభ్యర్థి శ్రీ హృషికేశ్ పైన దాడి చెందినందున పోలింగ్ ఆపివేశారు.

అన్ని నియోజక వర్గాలలోను రేపు ఉదయం ఎనిమిది గంటలకు వోట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది

1977 ఎన్నికలలోమార్క్సిస్టు, వామపక్ష ప్రంటు 29 స్థానాలు సంపాదించుకొంది.

### మధ్యప్రదేశ్‌లో ప్రశాంతంగా పోలింగ్

భూపాల్, జనవరి, 6: మధ్యప్రదేశ్ నుంచి నేడు పోలింగ్ జరిగిన 18 లోక్‌సభ నియోజకవర్గాలలో, ఒక శాసనసభ నియోజకవర్గంలో నేడు రెండవవిడత పోలింగ్ పూర్తి అయింది. 50—55 శాతం వోట్లు పోలయాయి.

జబల్పూర్— గుణనియోజక వర్గాలలో రెండు సంఘటనలు మినహా మిగతా పోలింగ్ యావత్తు ప్రశాంతంగా సాగినట్లు తెలుస్తున్నది

ఆరు నియోజకవర్గాలలో 60శాతం మేరకు పోలయినట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్‌లోని ఎటా నియోజకవర్గం లోని ఆరు బూతులలోను, కైరానాలో మూడు పోలింగ్ బూతులలోను తిరిగి పోలింగ్ జరుగుతుంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వు చేసింది.

కైరానా నియోజక వర్గం నుంచి ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ కార్య శ్రమిక నాయకురాలిని పోటీ చేస్తున్నది.

హరియాణా నియోజకవర్గాలలో నాలుగు పోలింగ్ బూత్‌లలో జనవరి పదిహేడవ తేదీ తిరిగి పోలింగ్ జరుగుతుంది.

నిజయరాజులో ముస్లిం మహిళలు, అంబాడీ స్త్రీలు సమధికోత్సాహంతో వోటింగ్‌లో పాల్గొన్నప్పటి ఫొటో.

## మెదక్‌లో మధ్యాహ్నానికి 60 శాతం పైగా ఓట్లు పోలు

హైదరాబాదు, జనవరి 6: కాంగ్రెసు(ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి పోటీ చేస్తున్న మెదక్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలలో ఈ మధ్యాహ్నానికి 60 శాతం మందికి పైగా వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకున్నారు.

పసిబిడ్డలను నెత్తుకునివున్న చాలామంది స్త్రీలు పోలింగ్ బూత్‌లవద్ద కనిపించారు.

నారాయణ్‌ఖేడ్‌లోని ఒక పోలింగ్ కేంద్రంలో మొదటి రెండు గంటలలో 300 వోట్లు పోలయ్యాయి. ఆ ప్రాంతంలోనే మరొక బూత్‌లో ఐదుగురు అంధస్త్రీలు, 91 సంవత్సరాల వయస్సుగల ఒక పౌరుడు వోట్లు వేశారు.

రాయపల్లి గ్రామంలోని 660 వోట్లలో మధ్యాహ్నం 2 గంటలకు 440 వోట్లు పోలయాయి. నారాయణ్‌పూర్, అందోల్ తాండాలోని 373 మంది వోటర్లలో 216 మంది మధ్యాహ్నం 1గంటకే వోట్లువేశారు.

అ మ్మ కము

పీసంబరు అఖరు కాబట్టి బాండ్లో కొన్ని కండిషనీలో 'బి'క్లాస్, 'సి' క్లాస్ నమ్మకా 2లారీలుకొనివున్నాము 8' × 4' సైజు తారు 30 నుంచి రు. 150 వరకు ఎన్ని పేట్లు కావాలన్న ఇవ్వగలవారము ఎక్కువగా కావలసిన వారు తమ అడ్రసు తెలుప ప్రార్థన నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్‌టాకీస్ వద్ద, విజయవాడ—2, ఫోన్ : 74919.

శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానం తాడంకి

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా, గన్నవరం తాలూకా, తాడంకి గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము తాలూకు యీ క్రింది వివరములు గల పనులకు సీలు చేసిన టెండర్లు తేది 22—1—1980 సాయంత్రం 3 గం.కి యీ క్రింది చిరునామాదారునికే తీసుకొనబడి, అదే సాయంత్రం 5 గంలకి టెండరుదారులు మరియు ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టరు వారి సమక్షంలో తెరువబడును టెండరుదార్లు 5 శాతం డిపాజిట్ దేవస్థానము పేరున బ్యాంకు డ్రాఫ్టు ద్వారా చెల్లించి, పనిరు డ్రాఫ్టును టెండరు అన్లేషనుకు జతపరచవలెను. ఇతర వివరములకు నరరు దేవస్థానపు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పని వివరం : 1 శ్రీ స్వామి వారి దేవస్థానం పడమర వైపు మారీ గోడ కట్టుట — 9,250

2 మరియు ఉత్తర వైపు మారీ గోడ కట్టుట — 8,400

3 శ్రీ స్వామివారి ధ్వజస్థంభము తిరిగి నిలబెట్టుట. — 5,200

మకాం: ఉయ్యూరు, తేది : 4 1 80 } వి. రాములు, మేనేజరు

ఆంధ్రా యూనివర్సిటీ

నోటిఫికేషన్

1980 మార్చి — ఎప్రిల్‌లో నిర్వహించు మెట్రిక్యులేషన్, పి యు సి., కోరియంటల్ స్టైటల్, మ్యూజిక్‌లో డిప్లొమా పరీక్ష మరియు బి ఏ., బి ఎస్‌సి. మరియు బి కాం [ఎస్ ఎస్] డిగ్రీపరీక్షలకు నిర్ణీత అడ్మిషన్ ఫీజులో బాటు దరకాస్తులు దాఖలు చేయవలసిన గడువులేది 25 జనవరి 1980 తేదివరకు పొడిగించబడినది.

పై నిర్ణీత తేదికి తర్వాత వచ్చిన దరకాస్తులను, పైన పేర్కొన్న వారి నిర్ణయానుసారము ఈ క్రింద తెలిపిన విధంగా అపరాధ రుసుం చెల్లించి, కొత్త సజ్జక్కులను అభ్యర్థులు ఎన్నుకొనవి పక్షంలో అంగీకరించబడును

మొదటి రెండు రోజులు రు. 2. తేది: 28 జనవరి 1980 వరకు.

మూడవ రోజు నుంచి 10 వరోజువరకు రు. 10లు. తేది 4ఫిబ్రవరి1980 వరకు.

పదకొండవరోజునుంచి ఇరవైయవరోజువరకు రు. 50 తేది 14ఫిబ్రవరి1980 వరకు.

20 రోజుల అనంతరమ్ గడిచ్చి అపరాధ రుసుం చెల్లించివచ్చుటివ్వ్ దరఖాస్తులు అంగీకరించబడవు

గమనిక : మ్యూస్కీము క్రింద పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఈ పరీక్షలకుగాను నిర్ణయించిన కొత్త దరకాస్తు ఫారములనే వుపయోగించవలెను. సప్లిమెంటల్ మరియు ప్రయివేటు అభ్యర్థులు దరకాస్తు ఫారములను వారి సమీపంలోని కళాశాల నుంచి తీసుకొనవచ్చును. పైన పేర్కొన్న మరియు లోగడ సంవత్సరపు దరకాస్తులు అంగీకరించబడవు.

యూనివర్శిటీఆఫీసు, వాల్తేరు, తేది 2.1.1980. } సి హెచ్ శ్రీరామమూర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

Endorsement No. B II (Sup)/343/80 (1) Dt. 2.1.1980.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అగ్నిమాపకదళ శాఖ

వేలము నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన ఫైర్ సర్వీసు తాలూకు కండెమ్నైన బండ్లను యూర్పు మండల ప్రాంతీయ అగ్నిమాపక దళాధికారి గారిచే ఆయా ప్రదేశములలో బహిరంగముగా వేలం చేయబడును

| క్ర.నెం. | బండ్ల వివరములు | వేలము చేయు ప్రదేశము, | వేలము చేయు కాలము, తారీఖు. |
|---|---|---|---|
| 1. | ఫైర్‌ఇంజను ఏ పి డబ్ల్యు 2332 రెడ్ ఫోర్డ్ 1959 మోడల్, | తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషను | ఉ 10.00గం లకు 18—1—1980 |
| 2. | ఫైర్ టెండరు ఏ పి. కె 3509 ఫోర్డ్ 1956 మోడలు | గుడివాడ ఫైర్ స్టేషను. | ఉ. 10.00 గం.లకు. 16—1—1980 |

వేలము వేయు నిబంధనలు:

1. వేలములో పాల్గొన దలచిన వారు వేలము ప్రారంభించే లోపల ప్రాంతీయ అగ్నిమాపక దళాధికారి వద్ద రూ 500— (అక్షరాలా ఐదు వందల రూపాయలు మాత్రము) ఎత్తెసు మనీ డిపాజిటు చేయువలెను అట్లు చేయనివారు వేలములో పాల్గొనుటకు అర్హులుకారు. వేలములో నోడిన వారికి ఈ డిపాజిటు వేలము పూర్తి కాగానే వాపసు చేయబడును
2. వేలములో గెలిచిన వారు వెంటనే వేలము సొమ్ములో 25 శాతం చెల్లించి, రశీదు పొంద వలయును. అట్లు చెల్లించనివి యెడల ఎత్తెసు మనీగా చెల్లించిన రూ 500 వారు పోగొటు కుందురు.
3. ఈ వేలము డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసు వారి అనుమతితో లోబడి జరుగును.
4. డైరెక్టర్ ఆఫ్ ఫైర్‌సర్వీసువారు అనుమతించిన వారం రోజుల లోగా వేలములో గెలిచినవారు మిగిలిన సొమ్మును సేల్సుటాక్స్‌తో సహా చెల్లించి బండ్లను స్వాధీనం చేసుకొనవలెను. అట్లు చేయని ఎడల అంతకు పూర్వము వారు చెల్లించిన మొత్తం సొమ్మును వారు పోగొటు కొందురు మరియు వారు బండ్లను తిరిగి వేలము చేయబడును. తిరిగి వేలము చేయుటవలన ప్రభుత్వము వారికి ఏదైనా నష్టము కల్గిన ఎడల ఆ నష్టమును మొదట వేలములో గెలిచిన సొమ్ము చెల్లించని వారి వద్దనుండి వసూలు చేయబడును
5. డైరెక్టర్ ఆఫ్ ఫైర్‌సర్వీసు వారు అనుమతి లభించనిచో వేలము పాడినవారు, చెల్లించిన మొత్తము సొమ్ము వాపసు చేయుటకు డైరెక్టరు వారి అనుమతి లభించు వరకు బండ్లకు వేలములోపడిన వారికి స్వాధీనము చేయుటకు వీలు లేదు.
6. వేలము పాడిన సమయమునుండి బండ్లను స్వాధీనము పొందు వరకు మధ్య కాలంలో బండ్లకు జరుగు నష్టమునకు డిపార్టుమెంటుకు బాధ్యత లేదు.
7. ఈ నిబంధనలను అవసరమైనప్పుడు మార్చు చేయుటకుగాని, అదనపు నిబంధనలు చేర్చుటకు గాను మా వద్ద పూర్తి గలదు.

(సం) సి. కె. రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫైర్‌సర్వీస్. హైదరాబాద్.

[DIPR No. 17/C2/Advt/80

ప్ర క ట న

రైతాంగ్రపయోజన్ రైతాంగ్రపయోజన్ ఉద్యోగ, వ్యాపార, విద్య, వివాహ, సంబంధ ప్రత్యేక పేజీ, పేజీ పృష్ఠి, మొదలు అదనపు ఏ యుపయోగాలు లు 116 లు ఫలం, ఫుష్ప, ఎరువు, సంధాన, ఆకు చదువులు అత్యాధునిక శిక్షణ ఫలితములతోనుండినను స్పష్టముగా నున్నవుంటాయి.

ఈ క్ష రా దే శ ము

అంధ్ర కాగ్రులు : గుంటూరులో ఒక కర్షక మహాసభ మూ కామము సిద్ధపరిచిన చిత్ర నామములకింద పరిచయమైన మదాదు నాయకు కారణాన 1979వ వర్షమునుండి కాటక ప్రాంతాలకు ఈశ్వరాన్నాన్ సరముగా తక్కువపశుమునకై తేది 3 1 1980న ప్రచురించిన "ఆంధ్ర పత్రిక"నందు నాచే చెప్పబడిన విధముగా భారత దేశమందలి ప్రతి వ్యవసాయ భూ కామందు "కాన్కల" చెల్లించి పర్మిట్ ప్రకారు లొంది కాటక నివృత్తిపొందేది

[1] పరమాత్ముని, పరమేశ్వరుల వివిధ పేళ్ల ద్వారా పేపరములు చేయుమన్న వ్యాపారులు వారి ప్రతి సంవత్సర రాబడి నుంచి 1 4 భాగమును వత్సరవారి లెక్కించి వడ్డీతో సహా క్రింది చిరునామా వార్కి చెల్లించేది

[2] పరమాత్ముని, పరప్పరులు వివిధ పేళ్ల లో, మహాత్ములను పూర్వపురాణ కథలను చలన చిత్రముల ద్వారా తీసినందున ఆయా చిత్రాధిపతులు, సంస్థాధిపతులు, నిర్మాతలు ఆయా చిత్రములు రాబడి నుంచి 3 4 భాగమును వడ్డీతో సహా క్రింది వాన్కి చెల్లించేది.

[3] పరత్నులని ఈశ్వరి యొక్క వివిధ పేళ్లతో ఫిల్మ్ వ్యాపార సంస్థాధీశులు ఆయా పాత్రధారులు, ప్రదర్శనా సంస్థాధీశులు వారి రాబడి ప్రతి వత్సరము లెక్కగట్టి వడ్డీతో సహా చెల్లించేది

ముఖ్యముగా పై కాన్కలతో ఫలములు, పుష్పములు, పత్రి, పసుపు, కుంకుమలు, గంధాధి అగరు చందనములు, పట్టు వంచెలు పీరలు, రవికెలు, [జత చా] అర్పించి తీర్థ, ప్రసాదులొందెడిది దేవాలయాది శిల్ప, గుహ మొల వాస్తునందు స్వయముగా కలసికొనేది.

దైవజ్ఞరాయసము సూర్యనారాయణరావు, బ్రాహీపేట, రెండవ లైను, దేవాలయము వక్కిల్లు, 14వ అడ్డరోడ్డు, గుంటూరు—2 ఆం ప్ర., దక్షిణభారతదేశము

# రాష్ట్రంలో లక్ష బేళ్ల పత్తి కొనుగోలుకు కార్యక్రమం

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

గుంటూరు, జనవరి 6 : 1979—80 పత్తి సీజను ప్రారంభమైన అనాయతు 1979 డిసెంబర్ 31వ తేదీలోగా భారత ఏపి సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 9000 బేళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు సంస్థ గుంటూరు ప్రాంత వ్యవసాయాధికారి శ్రీ ఎస్. కె. రూపా తెలియజేశారు. ఈ సీజనులో రాష్ట్రంలో లక్షబేళ్ల పత్తిని కొనవలసి వస్తుంది.

గుంటూరు, నెల్లూరు, అదిలాబాద్, వైరా, ఆదోని, నరస్వాల సెంటర్‌లలో 9000 బేళ్ల కొనుగోలు చెయ్యడం జరిగినట్లు తెలిపారు.

మేదరమెట్ల, ఇంకొల్లు, పరమూరు, పెద నందిపాడు, గణపవరం కేంద్రాలలో కూడా కొనుగోలు ప్రారంభించాలని తమ సంస్థతల పెట్టినట్లు ఆయన తెలియజేశారు

1978—79 సీజనులో డిసెంబర్ 31 రాష్ట్రంలో 6,330 బేళ్ల పత్తి కొనుగోలు చెయ్యగా 1979—80 సీజనులో డిసెంబర్ 31కి 9,000 బేళ్ళపత్తి కొనడం చెయ్యబడింది.

రాష్ట్రప్రభుత్వం విద్యుచ్ఛక్తి కోత విధించినందువల్ల ముడిపత్తి ప్రాసెస్ చెయ్యడంలో [కుద్దిక్యాక్రమ నిర్వహణలో] పత్తి సంస్థ చాలా ఇబ్బందులు పడుతున్నది. సంస్థ అజమాయిషీలోని కుద్దికర్మాగారాలకు విద్యుచ్ఛక్తి కోతమినహాయిస్తే కొనుగోలు తీవ్రతరం చెయ్యగలమని రాష్ట్రప్రభుత్వానికి తెలిపి వున్నాము. అంతేకాక మార్కెటింగ్ వ్యవస్థను కూడా ప్రభుత్వం పటిష్ఠం చెయ్యవలసివుంది. ఆవిధంగా పంటలకు మద్దతు కోటాలు ఎక్కువగా రావడానికి అవకాశం వుంటుంది. రాష్ట్రంలో లక్ష బేళ్ళపత్తిని కొనుగోలు చేసే ఉద్దేశంలో వున్నాము అని కూడా శ్రీయుత అన్నారు.

## ఢిల్లీలో ఈ9న కాంగ్రెస్ (యు) కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 6 : దేశంలో ఎన్నికల అనంతరం ఏర్పడిన ఎన్నికల్లో ఎంపికైన కాంగ్రెస్[యు] పార్లమెంటరీ సంఘం, కేంద్ర పార్లమెంటరీ బోర్డులు జనవరి 9వ తేదీన ఇక్కడ సమావేశమవుతాయి.

పై రెండు పార్టీ విభాగాలపై ఉమ్మడి సమావేశంలో ఎన్నికల అనంతరం ఏర్పడ్డ పరిస్థితులు సంబంధించి పార్టీ భవిష్యత్తులో ఎలా రించవలసిన చర్యలు గురించి చర్చించడం జరుగుతుందని కాంగ్రెస్ [యు] ప్రధాన కార్యదర్శి శ్రీ ఎహ్మద్ యూనస్ సలీం నివ్వ ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

అస్సాంలో గవర్నరు పాలనకు స్వస్తి చెప్పి జనతా, ఇతర పార్టీలతో పాత్తు కుదుర్చుకొని కాంగ్రెస్ [యు] మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్న దృష్ట్యా ఏర్పడిన పరిణామాలను కూడా పై సమావేశంలో పరిశీలించడం జరుగుతుంది

కాంగ్రెస్ [యు] అధ్యక్షులు శ్రీ దేవరాజ అర్స్ ఈ సమావేశంలో పాల్గొనడానికి జనవరి 8వ తేదీన ఇక్కడకు రావలసి ఉన్నది.

—o—

గుంటూరు, జనవరి 6 : గుంటూరు జిల్లాలో వోట్ల లెక్కింపు కార్యక్రమమును పరిశీలించేందుకు పత్రికాప్రతినిధులు అప్పగించబడ్డారు. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో వోట్ల లెక్కింపు ప్రదేశము లోనికి అధికారులు, అభ్యర్థులు, కొద్దిమంది ఏజెంట్లు మాత్రమే పంపబడ్డారు.

# రాష్ట్రంలో ఆరునెలలో తూములు,వంతెనల నిర్మాణం: మంత్రి రోశయ్య ఆదేశం

[స్వకీయ విలేఖరి]

విశాఖపట్నం, జనవరి 6 : రాష్ట్రంలో తూములు, వంతెనల పనులు ప్రారంభించిన ఆరునెలలోగా పూర్తి చెయ్యాలనుకున్నా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య రాష్ట్రప్రధానులు చీఫ్ ఇంజనీర్లకు ఆదేశించారు. ఈ ఆదేశాలను భద్రతగా అమలు పరచేవిధంగా రోడ్లు, భవనాలశాఖ సూపరింటెండింగ ఇంజనీర్లు అందరికీ ఉత్తర్వులు జారీ చెయ్యాల్సిందిగా మంత్రి చీఫ్ ఇంజనీర్లకు సూచించారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ దూరాల్లపై వున్న కాలువల మీద జరుగుతున్న వంతెనలు, తూములు నిర్మాణం పనులలో 95 శాతం కొద్దినెలల్లో పూర్తవుతాయని, కాని మిగతావనులు పూర్తికావడానికి కొద్దిసంవత్సరాలు పట్టవచ్చునని శ్రీ రోశయ్య తెలియజేశారు. దీనివలన వాహనాలు తాత్కాలికంగా వేయబడిన సన్నని కచ్చారోడ్ల మీదుగా వెళ్లవలసి వస్తుంది. ఇది వర్షాకాలంలో వాహనాలకు బాగా యిబ్బంది కలిగిస్తుంది.

తూము కొన్నిచోట్ల అసంపూర్తిగా వుండి పోయిన వంతెనలనిర్మాణాలను చూసామని, ఇక మీదట ఈ పనులలో జాప్యం జరిగితే తగు చర్యలు తీసుకోబడతాయని శ్రీ రోశయ్య తెలియజేశారు.

## రేవు ప్రాంతంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి విస్తరణ

విశాఖరేవు ప్రాంతంలోని టెలిఫోన్స్ ఎక్స్ఛేంజి మరో 100 లైన్లతో విస్తరించబడుతుంది జరిగింది ఈ విస్తరణ కార్యక్రమానికి విశాఖపట్నం కర్మాగారం పర్యవేక్షణ మేనేజరు శ్రీ సి. ఎం. మహాపాత్రో ప్రారంభోత్సవంచేశారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ మహాపాత్రో విశాఖ ఉక్కుకర్మాగారానికి అవసరమైన టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు ఏర్పాటుచేసి తగినన్ని విస్తరణ సదుపాయాలు ఏర్పాటు చేయడంలో టెలికమ్యూనికేషన్స్ శాఖ సహాయపడగలదన్న ఆశాభావం వ్యక్తపరచారు.

ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజరు శ్రీ పి హెచ్. చౌదరి విశాఖపట్టణం నగరంలో 150 కోట్ల రూపాయల ఖర్చుతోగల 20 సంవత్సరాల బృహత్ ప్రణాళికను, ఉక్కుకర్మాగారం ప్రాంతంలో అమలుపరచడానికి ఇతర పథకాలను అమలుకు ప్రణాళిక రూపొందించనున్నట్లు జెలిపియుతారు.

—o—

## పోలింగు సిబ్బంది వాహనంపై ఉగ్రవాదుల దాడి

హైదరాబాద్, జనవరి 6 వరంగల్లు జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో భాగమైన గిరిజన ప్రాంతంలో నేటి ఉదయం ఎన్నికల పోలింగు సిబ్బందిని, ఇతర వస్తువులను తీసుకువెడుతున్న ఒక వాహనంపై ఉగ్రవాదులు దాడిచేసి తూటా రూపాలతో ఇక్కడి అధికారులు అందిన సమాచారం ద్వారా తెలుస్తోంది

ఈ వారి లందిన వెంటనే సమీపంలో వున్న నర్సంపేట పోలీసు స్టేషనుకు సమాచారం పంపి సిబ్బందిని, వాహనాన్ని రక్షించారు

ఈ సంఘటనలకర్గం శ్రీ కొండపల్లి సీతారామయ్య వర్గంగా చెప్పబడుతోంది

పైదేవర్తె గ్రామపంచాయితీకి చెందకోవలసి వున్న ఈ పోలింగు సిబ్బంది వున్న వాహనం ఒకచోట రోడ్డుకు అడ్డంగా పెడుతున్నప్పుడు పై దాడి జరిగింది.

## గుజరాత్‌లో మందకొడి పోలింగ్

అహ్మదాబాద్, జనవరి 6. గుజరాత్‌లో పట్టణ ప్రాంతాలు అధికంగావుండే పదమూడు లోక్‌సభ నియోజకవర్గాలలో నేటి ఉదయం మందకొడి నుంచి ఒకమాదిరి వరకు పోలింగ్ ప్రారంభమయినట్లు వార్తలు వచ్చాయి. కాగా గురువారంనాడు పోలింగ్ జరిగిన పదమూడు నియోజకవర్గాలలో వోట్ల లెక్కింపు మరో మూడు గంటల తర్వాత ప్రారంభమయింది

గుజరాత్ నియోజక వర్గంనుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ [యు] అభ్యర్థి శ్రీ హితేంద్రదేశాయ్ నేటి ఉదయం కొన్ని పోలింగ్ కేంద్రాలు సందర్శించారు. జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ అశోక్‌మెహతా, ఇందిరా కాం. [ఐ] అభ్యర్థి శ్రీ పి. డి. పటేల్ నుంచి ఆయన గట్టి పోటీ ఎదుర్కోయిన్నారు.

## రేపు సెనగ రాకడ తగ్గుదల: ధరలు పెరుగుదల

నుద్రాసు, జనవరి 6. ఈవారం మార్కెట్టుకు వేరుసెనగ రాకడం తగ్గింది. గత శనివారం నాటికి రోజుకు 1000—1200 టన్నులు దిగిన వేరుసెనగ ఈవారం మధ్యలో 700 టన్నులకు, వారాంతంలో 500—600 టన్నులకు తగ్గిపోయింది. శీతాకాలపు పంట రాకడ తగ్గిపోయింది అని ఇది సూచిస్తున్నది. ఈ నెలలో ముందు ముందు వేరుసెనగ రాకడ ఇంకా ఎక్కువ పడిపోయిందని మార్కెట్ వ్యాపారులు భయపడుతున్నారు.

క్రిందటి శనివారం 80 కె.జి. ల బస్తా రు 310—315 లు ఉన్న కర్నూలు ధర వారాంతానికి రు 350—355 లకు పెరిగింది ప్రస్తుత ధరలలో వేరుసెనగను వేరుసెనగ నూనెను రిఫైనరీల వారు మాత్రమే కొని నిల్వ లేకుండా వ్యాపారం చేసే స్థితి ఉంది. గానుగల్లో వేరుసెనగ నూనె తీయడం తగ్గి ఆరకాం ఉంది. ఎస్ టి సి భారీ ఎత్తున పామోలిన్‌ను విడుదల చేయకపోతే వేరుసెనగ ధర, ఆకాశాన్ని అంటి ఉండేది.

పామోలిన్ అమ్మకాలు ప్రైవేటు వ్యాపారుల మధ్య అల్పంగా జరుగుతున్నందున ధర నిలకడగా ఉంది ధర డ్రమ్ములో సహా క్వింటాలు రు. 860—865 ఉంది. [పప్పులదినం] విడగ నూనె రు 830—835 లు ధరల్లో [పప్పులకనం] అమ్మకాలు జరిగాయి.

వేరుసెనగ పిండి 70 కే జి. ల బస్తా పంచితోను, పప్పులతోనూ వారం ఆరంభంలో రు. 106 లు ఉంది క్రమేణా రేటు వారంలో రు. 105 లకు తగ్గిపోయింది.

## మార్కెట్ ధరలు

నుద్రాసు, జనవరి 6 గత వారం మార్కెట్ ధరలు క్రింద విధంగా వున్నాయి

| | | |
|---|---|---|
| బియ్యం (పొన్ని) సూపర్ | రు | 175—200 |
| బియ్యం స్టాండర్డ్ | రు. | 175—190 |
| పప్పు 75 కె.జి. | రు | 185 |
| చింత | | 2 20—2 70 |
| ఉప్పుడు బియ్యం పొన్ని 75 కె.జి. | | 175—180 |
| ఎ ఆర్ 20 | | 160—170 |
| మిర్చి కిలో | రు. | 2 10 2.50 |
| ముతక ధాన్యాలు | | |
| మొక్క జొన్న క్వింటాలు | రు | 115 |
| సజ్జ క్వింటాలు | రు. | 120 |
| జొన్న క్వింటాలు | రు. | 107 |
| రాగి 90 కె.జి. | రు. | 98 |
| శనగలు క్వింటాలు | రు. | 270—275 |
| శనగపప్పు క్వింటాలు | రు. | 279—280 |
| చిల్లరధర కిలో | రు. | 3 00 |
| కందులు క్వింటాలు | రు. | 320—325 |
| కందిపప్పు 90 కి. | | 405—470 |
| చిల్లరధర కిలో | రు | 4.50—5 20 |
| మినుములు క్వింటాలు | రు | 275—280 |
| మినపప్పు 90 కె.జి. | రు. | 310—345 |
| చిల్లరధర కిలో | రు. | 4.00—4 20 |
| పెసలు క్వింటాలు | | 350 |
| పెసరపప్పు 90కి. | రు. | 385—420 |
| చిల్లర ధర కిలో | రు. | 4.50—4 80 |
| నిలవ క్వింటాలు (రాజమండ్రి) | రు. | 500—600 |
| పారి | రు | 550 |
| చిల్లరధర కె.జి | రు. | 6 80—8.50 |
| రసిబాలా (గుంటూరు) క్వింటాలు | | 260—320 |
| గుంతకల్లు | రు. | 270—280 |
| చిల్లరధర కిలో | రు. | 3.00 3 80 |
| పెద్దల్లి క్వింటాలు (పెద్దపల్లి) | రు. | 260—270 |
| పసుపు | రు. | 190—200 |
| చిల్లరధర కిలో | రు | 3.00—4 00 |
| దీనుపండు క్వింటాలు | | |
| ప్రత్యేక రకం | | 630—650 |
| 1 వ రకం | | 560—580 |
| రెండవ రకం | | 530—540 |
| మూడవ రకం | | 470—480 |
| చౌకరకం | | 350—380 |
| చిల్లరధర కె.జి. | | 6 00—8 00 |
| బెల్లం క్వింటాలు స్పెషల్ | రు | 300—320 |
| మొదటి రకం | రు. | 280—290 |
| రెండవ రకం | రు | 260—270 |
| చిల్లర ధర | రు | 3 00—3 60 |
| గుంటూరు కాయలు క్వింటాలు | | |
| మొదటి రకం | రు | 500—510 |
| రెండవ రకం | రు | 450—460 |
| చిల్లర కిలో | రు | 5 00—6 00 |
| పసుపు క్వింటాలు కేరళ | రు | 430—440 |
| ఈరోడ్ | రు | 320—340 |
| చిల్లర కె.జి. | రు | 7.00—8.00 |

రష్యాపై పాశ్చాత్యదేశాల

# ఉమ్మడి ఆంక్షల ప్రతిపాదనకు ఆదిలోనే హంసపాదు

లండన్, జనవరి 6. ఆఫ్ఘనిస్తాన్‌లో, రష్యా జోక్యానికి ప్రతిగా పాశ్చాత్య దేశాలు సంయుక్తంగా వ్యవహరించవలసి అట్లాంటి వ్యవహరించటం జరుగుతుందని, చాలా సమర్థవంతమైన ప్రతిపాదన ఏవిధ యూరోపు దేశాల రాజధానులనుంచి వస్తున్న సమాచారాన్ని బట్టి, ప్రతిపాదనం అయిన పట్టి ప్రతిపాదనగా గోచరిస్తున్నది

ఈ వారం ఆరంభంలో, నాటోకూటమి సమావేశం అయి, రష్యకు వ్యతిరేకంగా ఏం కొనవలసిన ప్రతి చర్యలు గురించి నిర్ణయించి నివ్వటికీలది అంతరాలభ సాధ్యంగా కనబడలేదు. లక్ష్యపు ప్రేమైనా, లాండనైనా ప్రతి చర్యగా 1980 లో జరగే మాస్కో ఒలింపిక్ పోటీలను బహిష్కరించాలనే ప్రతిపాదన కూడా జరిగింది కాని క్రీడారంగంలోకి రాజకీయాలు తోపించరాదని 'ఒలింపిక్ కమిటీ లధికార్లు అప్పుడే తమ అభిప్రాయాలు చెప్పారు.

ప్రెసిడెంట్‌కార్టర్ బ్రిటిష్ ప్రధాని శ్రీమతి థాచర్ అభిలషించినట్లు లంక్షలు విధించే గట్టి పైభరిలవలంభించుటకు గాని, ప్రచ్ఛన్న యుద్ధ ప్రతిస్పర్థతను మరల రీయికునివ్వేందుకు గాని ఫ్రెంచు, పశ్చిమజర్మనీ ప్రధానులు అంత సుముఖంగా లేరని తెలిసింది, బాన్‌నుంచి వచ్చిన వార్తల లెబ్బుతున్నవి

పశ్చిమజర్మనీ ప్రధానమంత్రి ముందుగానే నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్‌తోను, తూర్పు జర్మనీ నాయకుల్ని శ్రీ హొనెకర్‌తోనూ సంప్రదింపులు జరుపనున్నారు

ఇక కృతనిశ్చయులై పుష్పట్లు తెలుస్తున్నది

## అంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

5-9-194, చిరాగ్ అలీ లేన్, హైదరాబాదు-500001

పై సురేంద్ర అండ్ సురేంద్ర ఇండస్ట్రీస్, ఎ-మంచిలీపట్నం, చంద్రగిరి, చిత్తూరు జిల్లా వారికి చెందిన పరిశ్రమ ఫ్యాక్టరీ భూమి [విస్తీర్ణం సుమారు 1 ఎకరం-15సెంట్లు] మరియు భవనములు (స్క్రిప్ట్ ఏరియా సుమారు 2000 చ. అడుగులు.)

1951 స్టేట్‌పై నాన్ యిల్ కార్పొరేషన్ చట్టము సెక్షన్ 29 క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, 5—9—194, చిరాగ్ అలీలేన్, హైదరాబాదు—500001 వారిచే

అ మ్మ క ము

పై పేరు గల వ్యక్తిరియొక్క అస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అలా" అను షరతుపై అమ్మకమునకు చూపెట్టబడుతున్నవి. అవసక్తి గల కొనుగోలుదారులందరూ పై అస్తుల పరిశీలనకై మా హెడ్ ఆఫీసున లేదా నెం. 543, బాలాజీ కాలని, పోస్టుబాక్సు నెం. 7, తిరుపతి-517502 నందు గల మా బ్రాంచిఆఫీసున తేది 8-1-1980 నుండి సంప్రదించి తమ అభ్యర్థితో బాటు ధరావత్తు మొత్తం క్రింద రు. 5000 - లు బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి తమ అభ్యర్థను పీలు చేసిన కవరునందుంచి కవరు పై భాగమున— Tender for the purchase of M s. Surendra and Surendra Industries A - Mangalure, Chittore District అని వ్రాసి 17—1—1980 మ. 3.00 గంటలకుగాని, అంతకుముందుగాగాని మా హెడ్ ఆఫీసునకు చేరునట్లు పంపవలెను. పరరు టెండర్లు అదేరోజు సాయంత్రం 3 30గం లకు తెరువబడును. ఏ కారణమును, మూసకుండా ఏ టెండరు నైనను అంగీకరించుటకూ తిరస్కరించుటకూ ఈ కార్పొరేషన్ అధికారమును రిజర్వు చేసుకొని ఉన్నది. విజయమ. పొందిన టెండరుదారుడు ధరావత్తు సొమ్ముతోబాటు పాటు మొత్తంలో 25 శాతం సొమ్మును అదే రోజున లేక కార్పొరేషన్‌చే నిర్ణయించబడిన రోజునగాని లేక అంతకు ముందుగాగాని మిగతా సొమ్మును 30 రోజులలోగా లేదా కార్పొరేషన్‌చే నిర్ణయించబడినవిధంగా చెల్లించవలెను. అలాచెయనంతట ధరావత్తు సొమ్ములో సహా మొత్తమునులన్నీ బుక పర్చుకొనబడును.

ఈ ప్రకటన/అమ్మకపు షరతులు ఎట్టి నోటీసు లేకుండా లేదా ఇచ్చి మేరకు మార్పు కొను అధికారము ఈ కార్పొరేషను రిజర్వు చేసుకొనియున్నది

ఇతర వివరములకు మా హెడ్ ఆఫీసు నందు లేదా బ్రాంచి ఆఫీసును ఏ పనిదినమునైనా ఆఫీసు పని వేళలలో సంప్రదించవచ్చును.

మేనేజింగు డైరెక్టరు

## నాగార్జున యూనివర్శిటీ

నాగార్జుననగర — 522 510

నోటిఫికేషన్

1980 ఏప్రిల్/మే లో నిర్వహించబడు బి ఏ, బి ఎస్‌సి, బి ఎస్‌డబ్ల్యు [హోం సైన్స్] మరియు బి కాం డిగ్రీ పరీక్షలకు హాజరుకు రిజిస్ట్రేషను నిమిత్తమై దరఖాస్తులు ఆలస్య రుసుం లేకుండా స్వీకరణకు గడువుతేదీ 21 జనవరి 1980 గా నిర్ణయించినట్లు యిందుమూలముగా తెలియజేయడమైనది

అన్యథా పైన్న దరఖాస్తులను ఈ క్రింద తెలిపినవిధంగా అపరాధ రుసుముతో అంగీకరించరు.

| | |
|---|---|
| మొదటి రెండురోజులకు అనగా 23 జనవరి 1980వరకు | రు. 2-00 |
| మూడవరోజునుండి పదవరోజువరకు అనగా 31జనవరి 80వరకు | రు. 10-00 |
| పదకొండవరోజునుండి20వరోజువరకుఅనగా 10ఫిబ్రవరి1980వరకు | రు 50-00 |

10 ఫిబ్రవరి 1980 తేదికి తర్వాత గడువు అపరాధ రుసుం చెల్లించినప్పటికీ దరఖాస్తులను అంగీకరించరు.

పరీక్షలు 1980 ఏప్రిల్ మూడవవారంలో ప్రారంభము కావచ్చును. ఖచ్చితమైన తేదీలు తర్వాత ప్రకటించబడును.

దరఖాస్తు ఫారములు పోస్టుమూలకంగా పొందదలచిన అభ్యర్థులు తాము యింతకు పూర్వము చదివియున్న లేక పరీక్షకు హాజరయిన కళాశాల ప్రిన్సిపాల్‌కు అభ్యర్థనలోపాటు స్వంత చిరునామా వ్రాసి, తగిన్న తపాలబిళ్లలు అంటించిన 9 × 25 సెం మీ సైజు కవరును పంపి పొందవచ్చును. ధరీ్తచేసిన దరఖాస్తులను అభ్యర్థులు తాము పరీక్షలకు హాజరుకాదలచినకళాశాలల ప్రిన్సిపాల్స్‌ద్వారా నిర్ణీత ఫీజుకు చెలానాను జతపర్చి యూనివర్శిటీ ఆఫీసుకు పంపవలసియుంటుంది.

దరఖాస్తు ఫారముల కోసం అభ్యర్థనలనుగాని లేదా ధరీ్తచేసిన ధరఖాస్తులను పరాసరి ఈ ఆఫీసుకు దాఖలు చేసినగాని, వానిని ఆమోదించరు.

యూనివర్శిటీ ఆఫీసు, నాగార్జుననగర్, 28డిసెంబరు79 } డి. మురళీకృష్ణ, ఐ.ఎ.ఎస్., రిజిస్ట్రార్.

ప్రొసీడింగ్స్ ఆఫ్ ది కమిషనర్,

## ఎండోమెంట్స్ డిపార్టుమెంట్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

D Dis. No M2/45866/79 dated 21-12 1979

విషయం—ఎండోమెంట్స్

# నవశకానికి నాంది?

న్యూఢిల్లీ, జనవరి 6 లోక్‌సభకు జరిగే పోలింగ్ రెండవ ఘట్టం నేడు సమాప్తం అయింది.లోగడ ఎన్నికలకంటె ఇది ఎంతో ప్రాధాన్యమైనది.

లోగడ ఎన్నికలలో ఒకపార్టీ అధికారంలో 30 సంవత్సరాలు నిరాటంకంగా కొనసాగింది. ప్రస్తుతపు ఎన్నికల ఫలితంగా ఏ పార్టీకి విస్పష్టమైన మెజారిటీ రాక పెక్కు పార్టీలు గెలుపొందితే మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటయే పరిస్థితి ఉంది.

ముఖ్యమైన మూడు ప్రధాన పార్టీలలో ఒక పార్టీకి విస్పష్టమైన మెజారిటీ లభిస్తే మరొక పార్టీ తగినంత బలం సంపాదించుకుంటే చెదురుమదురుగా చిన్నర పార్టీలు వస్తే దేశంలో రెండు పార్టీల విధానం కొనసాగడానికి తావు ఏర్పడవచ్చు

పండిట్ నెహ్రూ నాయకత్వంలోన శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో కొద్ది కాలం శ్రీ లాల్‌బహదూర్ నాయకత్వంలోను కాంగ్రెసు పార్టీ కేంద్రంలో 30 సంవత్సరాలు అధికారం సాగించింది.

పోటీలో పెక్కు పార్టీలు ఉన్నందున పోలయిన వోట్లలో 43 శాతంకు తక్కువ లభించినా కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది.

వాస్తవానికి 1971లో ఇందిరా ప్రభంజనం ఉన్నప్పుడు కాంగ్రెసు 518 స్థానాలలోను 352 స్థానాలు గెల్చుకున్నది. పోలయిన వోట్లు 43.68 శాతం మాత్రమే.

1977 ఎన్నికలలో కాంగ్రెసు ఏకచత్రాధిపత్యం దెబ్బ తిన్నది. ఇందిరాగాంధి రెండువుర సంవత్సరాల అత్యవసర పరిస్థితి పాలన కారణం. జయప్రకాశ్ నారాయణ నాయకత్వంలో రాజకీయశక్తుల పునస్సమీకరణ జరిగింది. ఎన్నికలలో కాంగ్రెసు వోడిపోయింది.

జనతా పార్టీ దాని మిత్ర పక్షాలు సి ఎఫ్ డి, కమ్యూనిస్టు—మార్క్సిస్టు—కాంగ్రెసు [ఒ] లు కలసి 47.33 శాతం వోట్లు సంపాదించి 320 స్థానాలు కైవశం చేసుకున్నాయి

అయితే జనతా ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటిన తరువాత నిలవలేకపోయింది. పార్టీలో చీలిక వచ్చింది. శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం పతనం చెందిన తరువాత జనతా నుండి చీలిపోయిన లోక్‌దళ్ వర్గం వారు కాంగ్రెసు [యు] తోడ్పాటుతో, బయట నుంచి ఇందిరా కాంగ్రెసు మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

అయితే భారత్‌లో కేంద్రంలో మొట్టమొదటి సారిగా నెలకొన్న ఈ మిశ్రమ మంత్రివర్గం ఎక్కువ కాలంనడవలేదు. ఇందిరా కాంగ్రెసు వారు మద్దతు ఉపసంహరించడంతో శ్రీ చరణ్‌సింగ్ ప్రధానిగా గల ఈ మంత్రి వర్గం పార్లమెంటులో చూడక రాజీనామా చేసింది లోక్‌సభను రద్దు చేయాలని సిఫారసు చేసింది.

ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో గట్టి నమ్మకం లేకుండానే కేంద్రంలో అధికారంలో ఉన్న వారు ఎన్నికలలో పాల్గొనడం ఇదే ప్రథమం.

అయితే 1977లో కాంగ్రెసు పార్టి ఎన్నికలలో పాల్గొంది కాని వారు వారికి గెలుస్తామన్న విశ్వాసం ఉంది అయితే ఎన్నికలలో వోడిపోయింది

ప్రస్తుతం ఎన్నికలలో మూడు ప్రధాన పార్టీలు పోటీలో ఉన్నాయి

ఎవరికి మొగ్గుగా గాలి వీచడం లేదు. ఎవరు గెలుస్తారన్నది ఎవరి మటుకు వారికి సంబంధించిన వూహాగానమే.

# భారత్‌కు సైనిక ఎలక్ట్రానిక్ పరికరాలు: సరఫరాకు అమెరికా సమాయత్తం

న్యూయార్క్, జనవరి 6 : అమెరికా, పాకిస్థాన్‌కు ఆయుధాలతోపాటు అణు ఇంధనాన్ని సరఫరాచేసే అవకాశం వుందని, అటి సమయంలో భారత్‌కు సైనికామరాలకు వనికి వచ్చే ఎలక్ట్రానిక్ పరికరాలను సరఫరా చేయువచ్చునని న్యూయార్క్ టైమ్స్ నిన్న నెల్లడించింది.

న్యూఢిల్లీలోని న్యూయార్క్ టైమ్స్ విలేఖరి దవుత్యవేత్తల ద్వారా ఈ విషయం తెలిసినట్లు ఒక వార్త పంపారు. అఫ్ఘనిస్థాన్‌నుంచి భారత ఉప ఖండానికి సోవియేట్ బెడద విస్తరించకుండా చేయడం కోసమే పాకిస్థాన్‌కు చైనా, అమెరికాలు ఆయుధ సహాయాన్ని అధికం చేస్తున్నాయని భారత్‌కు నచ్చజెప్పడంకోసం అమెరికా ప్రభుత్వం చైనా మద్దతుతో కృషి చేస్తున్నట్లు కూడా న్యూయార్క్ టైమ్స్ పేర్కొన్నది

న్యూఢిల్లీతో సంబంధాలను పటిష్టం చేసుకోడానికి చైనా అమితాశక్తి చూపుతున్నట్లు తెలిసింది.

## విశాఖలో భాట్టం ఓటు పోలు

విశాఖపట్టణం, జనవరి 6: విశాఖపట్టణంలోక్‌సభ స్థానం కాంగ్రెస్ [యు] అభ్యర్థి, కాంగ్రెసు [యు] జాతీయ సభా పార్టీ నాయకుడు అయిన శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ ఉదయం 9.30 గంటలకు కె.జి. ఆస్పత్రి సమీపంలోని అప్పన్నగారి చత్రం పోలింగ్ కేంద్రానికి వచ్చివోటు వేశారు.

శ్రీ శ్రీరామమూర్తితో పాటు ఆయన సతీమణి కూడా పోలింగ్ కేంద్రానికి వచ్చారు.

## ఎన్నికల ఫలితాలకు రెండు ఫోన్ నెంబరు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జనవరి 6 రాష్ట్ర సమాచార శాఖ జనవరి ఏడవ తేది మధ్యాహ్నం నుంచి గుంటూరు నగరంలో టెలిఫోన్‌లో ఎన్నికల ఫలితాలు ప్రకటించడానికి ఏర్పాట్లు చేసింది 22205 నెంబరును టెలిఫోన్ చేస్తే ఫలితాలు తెలుసుకోగలరు ఈ టెలిఫోన్ బూత్ పేట తాలూకా ఆఫీసు వద్దగల ఎస్ జి ఓ హైస్కూల్ వద్ద ఉంటుంది అక్కడే పెద్ద ఎన్నికల ఫలితాల బోర్డు పెట్టుతారుకూడా.

ఇదికాక టవున్‌లోని టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో ఆరవ తేదీ సాయంకాలం నుంచి ఎన్నికల ఫలితాల ప్రకటనకు ఏర్పాట్లు చెయ్యబడుతున్నవి 23456 నెంబరుకు ఫోన్ చేస్తే ఫలితాలు తెలుసుకోవచ్చని జనవరి మూడున విడుదల చేసిన ఎన్నికల ఫలితాలు ఇక్కడ ముందు తెల్పబడుతవి

## సస్సారంలో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయ

సస్సారం, జనవరి 6 : సస్సారం పార్లమెంటరీ నియోజక వర్గం నుండి లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ దయాశంకర్‌రాం. జనతా అభ్యర్థి శ్రీ జగజ్జీవన్‌రామ్‌కు మద్దతుగా, పోటీనుండి విరమించుకున్నారు

# పశ్చిమ బెంగాల్‌లో భారీ ఎత్తున పోలింగు

కలకత్తా, జనవరి 6 పశ్చిమబెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగు నేటి ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైంది శీతాకాలం ఎండ ఉదయమే ప్రారంభమైంది చలి గాలి కూడా వుంది ఈ రాష్ట్రములో పోలింగు కేంద్రాలు ఇంకా తెరవడానికి ముందే వోటర్లు పెద్ద సంఖ్యలో వెళ్లి క్యూలలో నిలబడి వున్నారు.

ఈ రాష్ట్రంలో మొత్తం 42 నియోజక వర్గాలు వున్నాయి. అయితే సేరం పూర్ నియోజకవర్గంలో లేబరు పార్టీ అభ్యర్థి మృత్యు చెయ్యబడినందున అక్కడ పోలింగు వాయిదా పడింది.

పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 290 లక్షల మంది వోటర్లు వున్నారు. 1977లో కంటే ఇప్పుడు 39 లక్షల మంది వోటరు అధికంగా వున్నారు

మార్క్సిస్టు అభ్యర్థి దినేష్ జోర్దార్‌కు రాష్ట్ర ఇంధన అభ్యర్థుడు ఘనిఖాన్ చౌదరికి మధ్య ముఖాముఖి పోటీ జరుగుతున్నది

అరంబాగ్ స్థానంలో జనతా నాయకుడు పిసి సేన్‌కు, మార్క్సిస్టు అభ్యర్థి విజయ్ కృష్ణ మోడక్‌కు మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది.

కేంద్రమంత్రి సుగతారాయ్ [అర్బరాం గ్రెసు], మార్క్సిస్టు ఫ్రంట్ అభ్యర్థి చిత్తబోస్, జనతా అభ్యర్థి అశోక్‌కృష్ణదత్తాం నుంచి తీవ్రమైన పోటీనిచ్చుకొంటున్నారు.

పోటీలో వున్న కొందరు ప్రముఖులు భ్యోతిర్మయి బోసు [డైమండ్ హార్బర్], ఎమర్‌మూర్తి [హావురా], అశోక్‌సేన్ [కలకత్తా ఈశాన్యం] ప్రియరంజన్‌దాస్‌మున్సి [దక్షిణ కలకత్తా]

కలకత్తాలోని మూడు నియోజకవర్గాలలోను మొదటి రెండు గంటలలోను 25 శాతం వోట్లు పోలయినవి. రాష్ట్రంలో పోలింగు ప్రశాంతంగానే జరుగుతోంది ప్రతి చోట పోలింగు కేంద్రాలవద్ద పెద్దసంఖ్యలో క్యూలు వున్నాయి.

పారిశ్రామిక ప్రాంతాలలో పోలింగు భారీ యెత్తున జరుగుతోంది. మొదటి మూడు గంటలలోను 35 శాతం వోట్లు పోలైనాయి.

వోటర్లు వాహనాల పై వెళ్లడం ఎక్కడా కనిపించలేదు. వోటర్లు పెద్ద సంఖ్యలో తమ అభిమాన పార్టీల బ్యానర్లు పట్టుకుని వూరేగుతూ పోలింగు కేంద్రాలకు వెడుతున్నారు.

కలకత్తా నగరవీధులు ఏదో వేడుకజరుగుతున్నట్లు కన్నుల పండుగగా కనబడుతోంది

బారక్‌పూర్, హావురా,అసన్‌సోల్, మాల్దాలలో ముమ్మరంగా పోలింగు జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ సచివాలయానికి సమాచారం చేరింది.

జాదవ్‌పూర్‌లో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించిన 20 మంది వ్యక్తులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

రాష్ట్ర గవర్నరు శ్రీ టి ఎన్. సింగ్ తన వోటు హక్కు వినియోగించుకోలేదని రాజ భవన్ ప్రతినిధి చెప్పారు. ఈయన వోటు వారణాశిలో వున్నది. పోస్టు ద్వారా కూడా వోటు వేయలేదు.

# యు. పి. లో మందకొడిగా తుది ఘట్టం పోలింగు

లక్నో, జనవరి 6 లోక్‌సభ ఎన్నికలలో తుదిఘట్టం పోలింగు ఉత్తరప్రదేశ్‌లో నేటి ఉదయం మందకొడిగా ప్రారంభమైంది

చాలా ప్రాంతాలలో విపరీతంగా చలి, పొగమంచు ఉన్నది అనేక కేంద్రాలలో పోలింగు కేంద్రం తెరచిన చాలాసేపటి వరకు వోటర్లు రాలేదు

గ్రామాలలో ప్రజలు పోలింగు కేంద్రాలకు తీరుబడిగా బయలుదేరారు. పోలింగు మధ్యాహ్నం నుంచి ముమ్మరం కావచ్చునని భావిస్తున్నారు.

యు. పి లో రెండవ ఘట్టం పోలింగు 35 లోక్‌సభ నియోజక వర్గాలలోను మరో 12 నియోజక వర్గాలలో, మిగిలి ఉన్న చోట్ల పోలింగు జరుగుతోంది

ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ పోటీ చేసిన బాగ్‌పట్ నియోజకవర్గంలోని ఒక పోలింగు కేంద్రంలో నేడు మళ్ళీ పోలింగు జరుగుతోంది. మీరట్ నియోజక వర్గంలోని రెండు పోలింగ్ కేంద్రాలలో కూడా నేడు తిరిగి పోలింగు జరుగుతోంది. ఈ కేంద్రాలలో బ్యాలెట్ పెట్టెలను బలవంతంగా ఎత్తుకు పోయినందునతిరిగిపోలింగు ఏర్పాటు చేయబడింది

యు. పి.లో అన్ని నియోజకవర్గాలలోని వోట్లను రేపు ఉదయం నుంచి లెక్కించాలని

(మిగతా 4 వ కాలంలో)

# హైదరాబాద్ పాతబస్తీలో ముమ్మరంగా పోలింగ్

(1 వ పేజీ తరువాయి)

మత సంక్షోభానికి గురియైన ప్రాంతాలు.

చార్మినార్ సమీపంలోని మౌలాగిల్లివద్ద పురుషుల పోలింగ్ కేంద్రంలో మొదటి రెండుగంటలలో 791 మంది పురుషులలో 200 మంది, 752 మంది స్త్రీలలో150 మంది వోటు చేశారు.

అలియాబాదు, షంషేర్‌గంజ్‌లలో పోలింగ్ ముమ్మరంగా జరుగుతున్నది. ఇక్కడే పెక్కువంది వోటర్ల పేర్ల జాబితా నుండి, కొట్టివేయబడినట్లు ఆరోపణలు వచ్చాయి

మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొనడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలీసులను ఏర్పాటు చేశారు

అలియాబాదులోని ఒకపోలింగ్ కేంద్రంలో ఉదయం 10 25 గంటలకు 931 మంది పురుషులలో 206 మంది. 879 మంది మహిళలలో 258 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు

బడ్డారు

అరబ్బులు ఎక్కువగా ఉండే బారకాసు పోలింగ్ స్టేషన్‌లో మహిళలు అంత ఉత్సాహం ప్రదర్శించలేదు ఇక్కడ 789 మంది మహిళా ఓటర్లలో మొదటి మూడు గంటలలో 104 మంది మాత్రమే వోటు చేశారు.

## క్షురకర్మనుండి పోలింగ్ కేంద్రానికి

మొగల్‌పురాలో రోడ్డుపై గడ్డం చేయించుకుంటున్న ఒక వ్యక్తి పత్రికల వారిని బాగా ఆకర్షించాడు. అతడు ఖరీదైన దుస్తులు వేసుకున్నాడు రోడ్డు మీద ఏర్పాటు చేయించుకుంటున్నాడేమనే సందేహం కలిగింది ఇంతలో విలేకరులు పోలింగ్ స్టేషన్‌కు చేరేసరికి గడ్డం గీయించుకుంటున్న వ్యక్తి వచ్చి వోటు చేసేందుకు క్యూలో నిలబడ్డాడు.

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ దిల్ సుక్‌రామ్, రంగారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ హెచ్ కె బాబు అనేక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు

పెక్కుచోట్ల తమ పేర్లు వోటర్ల జాబితాలో లేవని ఫిర్యాదులు చేయబడినవి

ఉదయం 8 20 గంటలకు సికింద్రాబాదు లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన వాంఖిడి బాలురు ఉన్నత పాఠశాలలో గల మహిళల బూత్‌లో 795 మంది ఎవ్వరూ వోటుహక్కు వినియోగించుకోలేదు ఇక్కడనే గల పురుషుల బూత్‌లో 851 మంది వోటర్లలో ఇద్దరు వోటు వేశారు

గోషామహల్ ఉన్నత పాఠశాలలోని స్త్రీ, పురుషుల ఉమ్మడి పోలింగ్‌కేంద్రంలో ఉదయం 8—30 గంటలకు 919 మంది వోటర్లలో 20 మంది పురుషులు వోటు చేశారు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో గల పోలింగ్ స్టేషన్‌లో మొదటి అరగంటలో 20 మంది పురుషులు, ఇక్కడనేగల మరో కేంద్రంలో 30 మంది పురుషుల వోటు చేశారు. ఇక్కడేవున్న ఒక మహిళా పోలింగ్ కేంద్రంలో మొదటి అరగంటలో ఐదుగురు, ఇంకోకేంద్రంలో మరో ఐదుగురుస్త్రీలు వోటు చేశారు

ఉస్మానియా ఆస్పత్రి సమీపంలో గల ముడిబజారులో పోలింగ్ మందకొడిగా ప్రారంభమై, 9 గంటలనుండి ముమ్మరమైంది.

## మధ్యాహ్నంవరకు మందకొడిగా పోలింగ్

హైదరాబాదు, జనవరి6. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో లోక్‌సభకు సంబంధించి హైదరాబాదు, సికిందరాబాదు, నల్లగొండ, సిద్దిపేట నియోజక వర్గాలలో పోలింగ్ ఇవ్వాళ మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా జరిగింది. పురుషులతో పోల్చినపుడు స్త్రీలు తక్కువగా పాల్గొన్నారు.

నల్లగొండ నియోజకవర్గంలోని హైదరాబాదు పోలింగ్ స్టేషన్‌లో 915 మంది పురుష వోటర్లలో 11 గంటలకు 300 మంది, 990 మంది స్త్రీ వోటర్లలో110 మంది వోటు చేశారు. అదే నియోజకవర్గంలోని మాధవనగర్ పోలింగ్ బూత్‌లో 840 మంది పురుషులకు 100 మంది, 881 మంది స్త్రీలకు 33 మంది మాత్రమే వోటు చేశారు. అదే నియోజకవర్గంలోని మాదన్నపేట పోలింగ్‌బూత్‌లో 873 మంది పురుషులకు 230 మంది, 840 మంది స్త్రీలకు 168 మంది వోటు చేశారు.అదే నియోజక వర్గంలోని చంచల్‌గూడాప్రభుత్వ ముద్రణాలయంలోని పోలింగ్ స్టేషన్‌లో 839 మంది పురుషులకు 150 మంది 750 మంది స్త్రీలకు 46 మంది తమ వోటు వేశారు. ఉదయం 9 గంటల దాకా ఒక్క వోటరు కూడా రాలేదు. అదేనియోజక వర్గంలోని మలక్‌పేటలోని ఒక పోలింగ్ బూత్‌లో 786 మంది పురుషులకు 153 మంది , 781 మంది స్త్రీలకు 64 మంది మధ్యాహ్నానికి వోటు చేశారు.

సికింద్రాబాదునియోజక వర్గంలోని ఇసామియా బజారులో బి ఎం ఎ హాలులో పెట్టిన సమ్మి బూత్‌లో 917 మంది వోటర్లలో 200 మంది వోటు చేశారు. అందులో 50 మంది స్త్రీలు.


శ్రీ సీతారామ ఎలక్ట్రికల్స్

పామారంగం చౌక్ – విజయవాడ-1.

వారు ది 5-1-1980 న నిర్వహించిన

గణేష్ ఫ్యాన్లు లక్కీ డ్రైజీ డ్రా ఫలితములు

మొదటి బహుమతి : గిఫ్ట్ కూపన్ నెం. 331

పొందినవారు : శ్రీ కడియం వెంకట సుబ్బారావు, భీమవరం.

డ్రా తీసినవారు : శ్రీ పి. నాగేశ్వరరావు, డివిజనల్ మేనేజర్, వైశ్యా బ్యాంక్, విజయవాడ.

రెండవ బహుమతి : గిఫ్ట్ కూపను నెం. 4

పొందినవారు : సెంట్ ఆన్స్ హాస్పిటల్, చీరాల.

డ్రా తీసినవారు : శ్రీ నందివాడ ఉమామహేశ్వరరావు, ఆడిటర్, విజయవాడ.

మూడవ బహుమతి : గిఫ్ట్ కూపను నెం. 117

పొందినవారు : శ్రీమతి జి. నాగరత్నమ్మ, అన్నవరం, గుడివాడతాలూకా.

డ్రా తీసినవారు : శ్రీ సామా సుబ్బారాయుడు, ప్రా : సామా ఏజన్సీస్, పొండర్ : శ్రీ సీతారామా ఎలక్ట్రికల్ అండ్ ఫ్యాన్సిస్టోర్, విజయవాడ.

ఈ స్కీములో పాల్గొన్నవారికి, డ్రా కార్యక్రమమునకు విచ్చేసిన వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు.



అతి ముఖ్య ప్రకటన

ఉప్పు కప్పురంబు ఒక్క పోలికనుండు, చూడచూడ రుచుల జాడ వేరు

ఒకేరకముగా కనిపించే అనేక ఆర్టిసిల్క్ వస్త్రములు తక్కువ ధరకు, అతి తక్కువ ధరలకు కూడా అనేకచోట్ల దొరికే అవకాశములున్నవి. నాణ్యము నాణ్యమే కొంచెము ఎక్కువ ధరలు ఉన్ననూ మీకు నమ్మకముగా, నాణ్యముగా, మన్నికగా, గ్యారంటీగా వుండగలవు.

అసలు బంగారము బంగారమే. కాకి బంగారము కాకి బంగారమే అనే లోకోక్తి మీకు మరొకసారి గుర్తుచేస్తున్నాము. ప్రతివారు కోరేది నాణ్యతయే. మీకు పరిచయమున్నుండి, నిజానిజములు వివరించి చెప్పి, గ్యారంటీ వస్త్రములు సమయిచేసే మి మీ అభిమాన పాపులల కొని అన్నివిధములా ప్రయోజనమును పొందండి

తక్కువ ధరలు, తగ్గింపు ధరలు అంటే నాసి రకములు, పాత రకములు అని గుర్తు ఉంచుకొనండి.

మీ శ్రేయోభిలాషులు,

విజయవాడ గవర్నరుపేట బట్టల వర్తకుల సంఘం,

బీసెంటు రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.



నమస్తేజీ!



గౌరవనీయులగు మా పాత గ్రూపులకు సంబంధించిన పాత ఏజంట్లందరిని వెంటనే వారు ఏజెంటుగా నమోదైన బ్రాంచీలను సంప్రదించవలసిందిగా కోరుతున్నాను.

ఈ క్రింద యిచ్చిన నమూనా ఫారంలో మా పాత ఏజెంట్లందరూ వారు మా బ్రాంచికి యిచ్చిన వ్యాపార వివరములను తెలియజేస్తూ డూప్లికేటులో సర్టిఫికేటును దాఖలు చేయవలసిందిగా కోరుచున్నాము.

1. Name of the group Membership No.
2. Total No of members enrolled
3. Please furnish the details separately for each member on plain paper as follows :

Instalments paid Receipt No.

Date from first month to the last month of payment — for each member showing therein the payments made by each instalment paid by Receipt and date. If the instalments are paid through Andhra Bank Ltd. then the particulars as to the name of the Branch amount paid on Rs. and the date of payment for each individual membership.

మీ సభ్యులమంచి అవసరమైన వివరాలు సేకరించడానికి ప్రయత్నించండి. అవి మి వద్ద లేకుంటే మీకు సంబంధించిన మా బ్రాంచి సహకారాన్ని కోరండి. ప్రతి సభ్యునికి సంబంధించిన వివరాలు మూడు కాపీలు తయారుచేయండి. అందులో ఒక కాపీ మీరు డ్రా చేసిన కమిషన్ వివరాలతోనూ మా ప్రదాన కార్యాలయానికి పంపండి అందులో కమిషన్ మొత్తము. రొక్కముగా తీసుకొన్న లేది లేదా అడ్జస్టుమెంటు ద్వారా మినహాయించుకొనబడినదా ? సభ్యత్వ సంఖ్య....గ్రూపు పేరు తెలియజేయవలెను.

ఈ వివరములన్ని మీవద్ద లేకుంటే, మీరు ఏజెంటుగా నమోదైన బ్రాంచి ఆఫీసు ఈ విషయంలో మీకు సహకరిస్తుంది.

ఈ సమాచారము మాకు అందగానే, మేము వెంటనే మా సభ్యుల ఖాతాలలో చేర్చవలసిన జమలను వెంటనే చేర్చి, మీ లెక్కలను తాజాగా వుంచగలుగుతాము. మీకు మేము బకాయి వున్నట్లయితే, మా బ్రాంచీలకు మీకు వెంటనే చెల్లించవలసిందిగా సూచనలను పంపగలము.

మేము పైన కోరిన విధంగా మీ లెక్కలను మాకు అందజేసి, మావద్దగల మి ఖాతాలను క్రమబద్ధంచేసి, మీకు చెలించవలసిన కమిషన్‌ను వెంటనే చెల్లించుటకు సహాయపడగలరు,

కృతజ్ఞతలతో
మీ విధేయులు

గుజరాత్ సేవింగ్స్

H O 518, కల్బాదేవి రోడ్,
బొంబాయి - 400 002.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయతీరాజ్ శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. ఆర్. వారి కార్యాలయం,
(ఎన్ ఏ. పి.), సర్కిల్,
A 14, శ్రీనివాసనగర్ కాలనీ, గుంటూరు. 522006

టెండరు నోటీసు నెం 4/79-80. తేది 27—12—1979

ఈ క్రింద తెలిపిన పనులను చేయుటకై అర్హులైన రిజిస్టరు కాంట్రాక్టర్లనుండి నిర్ణీత పద్ధతిలో సీలుచేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. ఆర్, ఎన్. ఏ. పి సర్కిల్, గుంటూరు వారికి వారిచే వారి కార్యాలయమునందు తేది 24—1—1980 నాడు మధ్యాహ్నము 3—00 గంటలవరకు అందుకొనబడి, అదే రోజున సాయంత్రము 3—30 గంటలకు టెండరు దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో సూపరింటెండింగ్ ఇంజనీరు పి. ఆర్., ఎన్. ఏ. పి. సర్కిల్, గుంటూరువారిచేగాని, లేదా ఉప్యూటీ వారిచే గాని తెరువబడును.

| క్రమ సంఖ్య | పని పేరు. | పనియొక్క అంచనా మొత్తం లక్షలలో. | టెండరు షెడ్యూలు ఖరీదు. | అమ్మకం పన్ను | ధరావత్తు | పని పూర్తి చేయవలసిన సమయం. | కాంట్రాక్టు స్వభావం. | కాంట్రాక్టరు యొక్క కనీస స్థోమత |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 2. | 3 | 4. | 5. | 6. | 7. | 8. | 9. |
| | ప్రకాశం జిల్లాలో సిఫ్రోరైదు బాధిత 52 గ్రామాలకు సమగ్ర రక్షిత మంచినీటి పథకం | | | | | | | |
| 1. | చందారం సమీపంలోహెడ్ వర్క్స్‌వద్దలంచెద్ద సోకండ్ పిల్టర్ల విపరాణం | రు. 8.149 | రు. 100 | రు. 5 | రు. 12,250 | 12 నెలలు. (సంవత్సరం నెలలు) | ఎల్ ఎస్.& కేటెడ్. | IIవ తరగతి కాంట్రాక్టరు ఆపైన. |

పైన తెలిపిన పనులకు సంబంధించి టెండరు షెడ్యూళ్ళ నమూనాలు కొరకై పంపు దరఖాస్తులను తేది 11—1—1980 నాడు పని అంతకు ముందుగా సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. ఆర్., ఎన్. ఏ. పి. సర్కిల్, గుంటూరు వారిచే వారి కార్యాలయమునందు జారీచేయబడును టెండరు షెడ్యూళ్ల ఖరీదు క్రింద పేర్కొనబడిన సొమ్ము క్రింద చెల్లించిన సొమ్ము ఎటి పరిస్థితులయందున తిరిగి చెల్లింపబడదు. టెండరు షెడ్యూళ్ళు పోను ద్వారా పంపబడవు కేవలం స్వయంగా మాత్రమే పొందవలెను.

టెండరు షెడ్యూళ్ల జారీ కొరకై నిర్ణయింపబడిన ఆఖరుతేదీ ఏదైనా సాధారణ సెలవు దినమైనప్పుడు షెడ్యూళ్లు మరుసటిరోజున మధ్యాహ్నము 12 00 గంటల వరకు జారీ చేయబడును.

టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన తేదీ ఒక అసాధారణ సెలవు దినమైనచో టెండర్లు అటు తరువాత పనిరోజున పైన తెలిపిన విధంగా నిర్ణీతపనుయుమునందు అందుకొనబడి అదేరోజున నిర్ణీత పనుయులో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి ఆర్, ఎన్. ఏ. పి., సర్కిల్, గుంటూరు వారిచే గాని లేదావారి డిప్యూటీచే గాని తెరువబడును.

టెండర్లు మరియు దీనికి సంబంధించిన పత్రములను ఒక సీలుచేసిన కవరునందుంచి దీనిపై టెండరు దారుని పేరు, అతని పూర్తి చిరునామా, టెండరు పెట్టిన పని పేరు, పనిస్థలవాసి, సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. ఆర్, ఎన్. ఏ. పి—సర్కిల్, గుంటూరు వారి చిరునామాకు పంపవలెను

టెండర్ డిపాజిట్ పనిస్థలమునకు అర్థమగునట్లు అంకెలలోను అక్షరములలోనూ వ్రాయవలెను.

ప్రతి టెండరుతో పాటుగా ధరావత్తు సొమ్ము డిపాజిట్ క్రింద పైన తెల్పిన సొమ్మునకు ఎదేని షెడ్యూల్డు బ్యాంకు యొక్క బ్రాంచిపైన డిమాండ్ డ్రాఫ్ట్, / కాల్‌డిపాజిట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి ఆర్, ఎన్. ఏ పి డివిజన్, గుంటూరు వారిపేర్ల పంది జతపర్చి పంపవలెను చెక్కులు, లేదా రొక్కం ఎటి పరిస్థితులయందునూ అంగీకరింపబడదు ధరావత్తు లేకుండా అందుకొనబడు టెండర్లు ఉచితంగా తిరస్కరించబడును.

టెండర్ షెడ్యూళ్ల జారీకొరకై పంపు దరఖాస్తులతోపాటుగా టెండరు దారుడు తమయొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ యొక్క కాపీని జతపర్చి పంపవలెను.

ప్రతి టెండరుతో పాటుగా తగిన ఖరీదుంటూక్సు అధికారిమండి నిర్ణీత పద్ధతిలో పొందిన ఖరీదుంటూక్సు క్లియరెన్సు సర్టిఫికేటును కూడా జతపర్చి పంపవలెను. టెండర్లు అందుకొనబడు తేదీనుండి ఒకసంవత్సరం క్రితం పొందిన సర్టిఫికేట్లు చెల్లవు

టెండర్ దారులు ఏ. పి. డి ఎఫ్ ఎస్ మరియు టెండరు దారుడు అగ్రిమెంటును కుదుర్చుకొనుటలో భాగం గల అదనపు స్పెసిఫికేషన్లు మరియు డాక్యుమెంట్లను పరిశీలించి వ్రాసినదిగా కోరడమైనది

టెండర్లు పరిష్కరించిన తరువాత నియమింపబడిన టెండరు దారుడు ప్రతి పనులకైన దరఖాస్తులు పెట్టుకొని పనుల కలాంతు చెల్లింప బడును.

ఏకారణం తెలుపకనే ఏ టెండరు నైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకూ సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎన్ ఏ. పి సర్కిల్, గుంటూరువారు నిబంధన చేసుకొని యున్నారు

(సం) పి. ఉమామహేశ్వరరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి ఆర్,
ఎన్. ఏ. పి. సర్కిల్, గుంటూరు

DIPR No 6 C2/Advt 80


(8 వ కాలం తరువాయి)

ఎన్నికల అధికారులు భావిస్తున్నారు యీ రాష్ట్రంలో 31 పేరుకు పైగా పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశారు 277 లక్షల పైగా వోటర్లు ఉన్నారు అభ్యర్థుల సంఖ్య 529. కాంగ్రెసు [ఎ] 47 మందిని, జనతాపార్టీ 47 మందిని, లోక్‌దళ్ 43 మందిని పోటీ పెట్టాయి అర్సుకాంగ్రెసు 16 మందిని,సి పి. ఐ ముగ్గురిని, మార్క్సిస్టుపార్టీ ఒకరిని నిలబెట్టాయి

గుర్తింపులేని పార్టీల అభ్యర్థులు 38 మంది, 278 మంది ఇండిపెండెంటు బరిలో రంగంలో ఉన్నారు.

పోటీ చేసిన ప్రముఖులు సంజయ్‌గాంధి, శ్రీమతి కమలా బహుగుణ, మాజీముఖ్యమంత్రులు జ్ఞానేశ్వర్‌మిశ్రా, రాజీందర్ సింగ్ యాదవ్.

150 మంది సభ్యులు ఎన్నికయ్యారు ఇప్పటి భర్తీ అయ్యారు కొత్తగా వచ్చారు.

# డాక్టర్ కబుర్లు

## బ్లడ్ ప్రెషర్-1

రక్తపుపోటునే బ్లడ్ ప్రెషర్ అని ఆంగ్లంలో అంటారని మీకందరికీ తెలిసే ఉంటుంది.

హృదయాన్నుంచి వెలువడే రక్తపు కొంత రక్తనాళాల పీడనశక్తి [పెరిఫరల్ రెసిస్టెన్స్] అనే రెండింటివల్ల ఏర్పడేదే రక్తపు పోటు [ప్రెషర్] అనేది. ఈ రెండూ గాకుండా రక్తపు చిక్కదనం కూడా బ్లడ్ ప్రెషర్‌కి కారణం అవుతుంది.

చాలామంది నాకు బ్లడ్ ప్రెషర్ ఉంది అనే విషయాన్ని మామూలుగా వ్యావహారికంగా కూడా వాడటం చేస్తున్నారు.

బ్లడ్ ప్రెషర్ లేకుండా మనుష్యులు బ్రతక లేరు. అయితే ఈ ప్రెషర్ ఎక్కువగా ఉన్నదా లేక మామూలు ప్రమాణంలో ఉన్నదా అనేది మాత్రం ముఖ్యంఅవుతుంది.

మామూలుగా వైద్యులు బ్లడ్ ప్రెషర్ తీసినపుడు రెండు సంఖ్యలను వ్రాయటం గమనించే ఉంటారు. పై సంఖ్యను సిస్టాలిక్ ప్రెషర్ అనీ, క్రింది సంఖ్యను డయాస్టాలిక్ ప్రెషర్ అనీ అర్థం చేసుకోవాలి. హృదయంలోని ఎడమ కర్ణిక ముకిళించుకున్న సమయంలో ఉద్భవించే పీడనశక్తిని సిస్టాలిక్ ప్రెషర్ అంటారు. ఎడమ కర్ణిక విశ్రాంతి తీసుకొనే సమయంలో రక్తనాళాలలో ఉండే రక్తపు పోటుని డయాస్టాలిక్ ప్రెషర్ అని అంటారు.

బ్లడ్ ప్రెషర్ ఎంత ఉంటే నార్మల్ అనే ప్రశ్న చాలామంది వేస్తూ ఉంటారు. బ్లడ్ ప్రెషర్ అనేది వయస్సునిబట్టి మారుతూ ఉంటుంది.

ఒకే వయస్సులో ఉన్న ఒక వ్యక్తికీ, ఇంకో వ్యక్తికీ బ్లడ్ ప్రెషర్ వేరువేరుగా ఉండవచ్చును. ఒకే వ్యక్తికి ఒకే రోజులో ప్రొద్దున, సాయంత్రం వేరువేరుగా ఉండవచ్చును.

శారీరక వ్యాయామం, మానసిక ఆందోళన, ఆహారపు అలవాట్లు, పొగత్రాగడం మొదలయిన వాటివల్ల బ్లడ్ ప్రెషర్ రోజురోజుకీ మారుతు చెందుతుంది.

పిన్నవయస్సులో 150—90 అనే ప్రెషర్ ఉంటే తగు జాగ్రత్త వహించాలని తెలుసుకోవాలి. 160—100 ఉన్నప్పుడు వారికి తప్పక వైద్యం చేయాల్సి ఉంటుంది.

సిస్టాలిక్ ప్రెషర్ : బ్లడ్ ప్రెషర్‌లోని సిస్టాలిక్ సంఖ్య, మానసిక ఆందోళనవల్ల ఎక్కువ అవుతుంది.

వయస్సు మీరిన వారిలో రక్తనాళాలలో ఏర్పడే 'పోకుడు' [అథిరోస్క్లిరోస్] వల్ల, హృదయంలోని అయోర్టిక్ వాల్వ్ సరిగా పని చేయక పోవడంవల్లను, థైరాయిడ్ గ్రంథి ఎక్కువ పని చేయటంవల్లను కూడా సిస్టాలిక్ బ్లడ్ ప్రెషర్ ఎక్కువగా ఉండవచ్చును. కాని ఈ సిస్టాలిక్ ప్రెషర్ ఎక్కువ అవటాన్ని పెద్దగా వైద్యులు లెక్కించరు.

డయాస్టాలిక్ ప్రెషర్:—

రక్తనాళాలు ముకిళించుకు పోవడం వల్ల ఈ విధమైన ప్రెషర్ ఎక్కువ అవుతుంది. ఇదిగాకుండా మూత్రపిండాలలోని రోగాలవల్లను, గర్భిణిలో వచ్చే వాతరోగాల వల్లను, మామూలుగా ఏ కారణమూ తెలియకుండా వచ్చే బ్లడ్ ప్రెషర్ రకంలోను డయాస్టాలిక్ ప్రెషర్ ఎక్కువగా ఉంటుంది.

పల్స్ ప్రెషర్ : సిస్టాలిక్ ప్రెషర్ నుంచి డయాస్టాలిక్ ప్రెషర్‌ని తీసివేస్తే పల్స్ ప్రెషర్ వస్తుంది. ఈ ప్రెషర్ ఎక్కువగా ఉంటే [40 కన్నా] బ్లడ్ ప్రెషర్ ఉందని అర్థం.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

# లేఖలు

## తిరుమలేశుని సన్నిధిలో రేడియో కేంద్రం

అర్యా, అమృతసర్ సిక్కుల స్వర్ణదేవాలయంలో ఇటీవల రేడియో ట్రాన్స్‌మిటర్ నెలకొల్పినట్టు అన్ని వార్తా పత్రికల్లోనూ ప్రచురించినారు. అదే విధంగా శ్రీ వేంకటేశుని సన్నిధిలో ప్రభుత్వంవారు లేదా దేవస్థానం యాజమాన్యంవారు కాని నెలకొల్పి ప్రతిదినం జరిగే కార్యక్రమాలు, భక్తి గీతాలను, ఆధ్యాత్మికోపన్యాసాలను ప్రసారంచేస్తే బాగుంటుంది. దానివలన ఎంతోమంది ఉత్తేజితులవుతారు. సాక్షాత్ స్వామిని దర్శించినంత ఆనందం కలుగుతుంది.

పి. ఎన్. చంద్రశేఖరయ్య, బనవనగుడి, హిందూపురం.

## సిటీబస్సులు నడపాలి

అర్యా, సిటీ బస్సుల జాతీయకరణ సభలంలో భాగంగా మూడు బస్సులను కొండపల్లివద్దగల థర్మల్ స్టేషన్ 'బి' కాలనీ వరకు ప్రవేశపెట్టడం వట్ల యీ ప్రాంత ప్రజలు ఆర్. టి. సి. వారి చర్యకు హర్షం ప్రకటిస్తున్నారు.

కళాత్మక బొమ్మల తయారీకి కొండపల్లి ప్రపంచ ప్రఖ్యాతి చెందినది. కొండపైన రెడ్డి రాజులచే నిర్మించబడిన కోటను దర్శించుటకు వేలాది యాత్రికులు వస్తున్నారు. ప్రవేశపెట్టిన 44, 45 మరియు 36 బి. సిటీ బస్సులను హెవీ ఇంజనీరింగ్ ప్రాజెక్టువరకు విస్తరించవేసినచో, టూరిస్టులకేగాక, భవిష్యత్తులో గొప్ప పారిశ్రామిక ప్రాంతముగా రూపొందుచున్న కొండపల్లినుండి నిత్యం విజయవాడ వెళ్లి వచ్చే ప్రయాణికులకు గూడా సౌకర్యంగా, సిటీ బస్సులను 'బి' కాలనీ నుండి పొడిగించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

బొర్రా వెంకటేశ్వరరావు. కార్యదర్శి. జనతాపార్టీ, కొండపల్లి [కృష్ణా]

## మకర సంక్రాంతి

అర్యా , మకర సంక్రాంతి 1980, సంవత్సరం జనవరి 14 గా, 15 వ తేదీయా జరువవలసినది. ఈ సంవత్సరం మకర సంక్రాంతి జనవరి 14 వ తేది సాయంత్రం 4న్నర గంటలకు రవి మకరములో ప్రవేశించును. ప్రవేశానంతరం అదేరోజే సంక్రాంతి ప్రయుక్త తర్పణ దానాదులు జరుపుకొనవలెనని, బ్ర. శ్రీ కుప్పా శివరామ బైరాగి సిద్ధాన్తి, షడ్దర్శనం సోమసుందరశర్మ సిద్ధాంతి గార్ల పంచాంగములలో వ్రాసినారు.

బ్ర. శ్రీ, చల్లపల్లి వెంకట సుబ్రహ్మణ్య సిద్ధాన్తిగారి, శృంగేరి, గుప్త, కాకినాడ, ఆంధ్రపత్రిక, మైసూరు, కన్నడ, గుడిపాడు గౌరిపెద్ది వారి పంచాంగములలో 14 వ తేది సోమవారం రాత్రికి అస్తమయానంతరం 5 ఘడియలకు పైననే రవి మకరములో ప్రవేశించును. గాన మరునటిదినం 15 వ తేదీన సంక్రాంతి ప్రయుక్తమైన తర్పణ దానాదులు జరుపుకొనవలెనని, వ్రాసియున్నారు. రెండు విధములుగా పంచాంగములలో నున్నందువలన, ఇచ్చితముగా ఏ రోజున సంక్రాంతి జరుపుకొనవలెననే సందేహము క్రజలలోను పురోహితులలోను కలుగుచున్నది. అందరూ సిద్ధాంతములు తెలిసిన వారుగా పురోహితులు ప్రజలు వుండరు. సర్వ సాధారణముగా, జనవరి 13 భోగి, 14 సంక్రాంతి యని పర్వులకు వాడుకలోయున్నది. కావున ఈ సందిగ్ధావస్థ తొలగిపోయి, కచ్చితముగా, జనవరి 14గా, లేక, 15 వ తేదీయా ఈ సంవత్సరము సంక్రాంతి పండుగ జరువవలసినది.

భాస్కర లక్ష్మీ నంసిహయ్య పురోహిత్ యాడికి, తాడిపత్రి తాలూకా[అనంతపురం]

## శ్రీ మాధవరామస్వామి ఆలయం

అర్యా, హిందూపురం తాలూకాకు చెందిన గోరంట్ల గ్రామంలో "మాధవ రాయస్వామి" ఆలయం వెలసియున్నది. అహర్నిశలు తమ శిల్ప కళానైపుణ్యాన్ని వెచ్చించి, నిర్జీవ శిలలకు జీవముపోసి, చిత్రించిన శిల్పాలతో కూడిన పవిత్ర క్షేత్రం నిత్య పూజలతో, నిర్మలత్వముతో విందుభక్తులతో కన్నుల పండుగ జేయవలసిన ఆలయం, మట్కా జూదాలయంగాను, ఆవరిశుభ్రాలయంగాను కనిపించుట మిక్కిలి శోచనీయం.

ప్రాచీన కళాకారుల శిల్ప కళా నైపుణ్యమును వేయి కనులతో గాంచి, కన్నుల విందునంది, అందరి దేవుల దర్శించి, ధ్యానించి వారి గాథలు విని, మీనులవిందునంది కష్టాలు మరచి, ఆనందముతో భగవత్ భక్తికాలక్షేపముతో, కాసేపు విశ్రాంతి పొంది రావలసినట్టి దేవాలయంలో కొందరు జనులు అచ్చోట చేయు అక్రమములను అరికట్టు శ్రద్ధవహించి, నిత్యపూజలు, నిర్మలత్వము, శుభ్రతల పెంపొందింపజేయు దేవాలయం, పవిత్రత కెట్టి భంగము వాటిల్లకుండా భగవత్ ఆలయంగానే వృద్ధి పొందించాలని దేవాదాయ, ధర్మాదాయశాఖ వారిక మనవి చేయుచున్నాము. భక్తులను దేవాలయాల సంబంధించిన లాభము కలుగజేయు కార్యక్రమాలు నిర్వహించవలసినదిగ విజ్ఞప్తి చేస్తున్నాను.

పంపలికోట హసన్‌ఖాన్, కొత్తకోట.

## రోడ్డు, కాలువలు దుస్థితి

అర్యా, మా గజపతినగరం గ్రామంలో రోడ్డు, కాలువలు చాల దీనస్థితిలో యున్నాయి. ముఖ్యంగా కొలాయిలు గత నాలుగు సంవత్సరాలనుండి చెడిపోవుచున్నారు. ఇప్పటికీ గోతులు తీస్తూ, కప్పుతూ యున్నారు. దీని కారణముగా కాల్వలలోని మురికి నీరు ఎక్కడ కక్కడ్డుంబించి పోయి ఉంది. దానితో పాటు దోమల విపరీతంగా వ్యాపించాయి. ఇంతవరకూ గజపతి నగరం, పంచాయితీ డిపార్టుమెంటువారు అప్పుడు పట్టించుకోవడంలేదు. కనీసం పై అధికారులు యీనా ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకుంటారని కోరుచున్నాము.

సి. శ్యామ్‌కుమార్, ఇతరులు, గజపతి [illegible]

## సందేహం

అర్యా, దిగువ మూడవ పాదము లోపించిన శ్లోకము ఉదహరించబడును. ప్రక్రమ భంగము లేక పూరించవలెను.

[illegible]

వేడికోలు. 'సుభాషిత సన్దోహం' లోని అన్న అర్థసూక్తి ఇది.

భారతం పఞ్చమో రత్నం
సుపుత్రః సప్తమో రసః
— — — — — —
జామాతా దశమః ప్రోక్తః!!

అసలు పై శ్లోక పాటము ఎడ కూడ నాకు సన్దేహమున్నది. విజ్ఞులు పరిశీలించగలరు.

ఇప్పగుంట స్వయమ్భూ 7—8—1069 భాగ్యనగరం—500003.

## క్రమము తప్పిన సీతారామకల్యాణం

అర్యా, "సీతారాముల కల్యాణం చూతము రారండి" అనే డబుల్ రికార్డు పాటను ఆకాశవాణి, వివిధభారతి వాణిజ్య విభాగంవారు, మొదట రెండవభాగం విన్పించి ఆ తరువాత రెండవభాగం విన్పిస్తున్నారు. దశరథరాజు సుతుడై వెలసి—కౌశికాయాగం రక్షణచేసి—జనకుని సభలో హరువిలు విరిచి మొ. విషయాలు మొదటిభాగంలోనూ, ఇక రెండవ భాగంలో సీతా రాముల అలంకరణ, వివాహవర్ణన మొ.వాటితో చివరకుమంగళాద్యంతో పాట ముగుస్తుంది. కాని ఆకాశవాణివారు మాత్రం ముందు విన్పించవలసింది తరువాత, తరువాత విన్పించవలసినభాగం ముందు విన్పించి గందరగోళం చేస్తున్నారు.

ఈ విషయం గురించి నాలుగు సం.లు క్రితం అంటే 1979 అక్టోబరులో నేను ఆకాశవాణికి ఉత్తరం వ్రాయగా, "మీ సూచన గమనించామండి" అని సమాధానం ఇచ్చి, ఆ తరువాత ఈ పాటను సరి అయిన పద్ధతిలోనే ప్రసారం చేశారు. కాని ఈ మధ్య మళ్లీ పాత పాడబాటున్నే చేస్తున్నారు[31—12—79 న ఉదయం 8—30 ని. లకు "జనరంజని"లో పొరబాటుగానే విన్పించారు] ఈసారి ఆకాశవాణికి రాయటం అనవసరం అనుకొని "అంధ్రపత్రికా ముఖంగా" ఆకాశవాణి మరియు శ్రోతల దృష్టికి తీసుకు వస్తున్నాను.

నున్నా మధుసూధనరావు, ఇంటి నెంబరు ఐ. సి. 247, ఇర్రం మంజిల్ కాలనీ హైదరాబాద్—4.

# వార్తావిదంబం

## కాకినాడలో ఆర్. టి. సి. నేషనల్ మజ్దూర్ యూనియన్ సభలు

కాకినాడ, జనవరి 6 : ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. నేషనల్ మజ్దూర్ యూనియన్ విజయనగరం ఏరియా, కాకినాడ సబ్‌ఏరియా మహాసభలు డిశంబరు 22, 23 తేదీలలో ఇక్కడ జరిగాయి.

ఈ సందర్భంగా 23 సాయంకాలం స్థానిక ఆర్. టి. సి. బస్సుస్టాండులో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఉప్పులూరి సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగింది.

రాష్ట్ర మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాదుమోహనరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వము, ఆర్. టి. సి. యాజమాన్యము జాతీయీకరణకు వ్యతిరేకంగా యిస్తుడు వికేంద్రీకరణ చేసి ప్రయివేటు ఆపరేటర్లకు బస్సులను యిచ్చే విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆర్. టి. సి.రోలాభాలు వివరీతంగా వస్తున్నా ఏ రాష్ట్రంలోలేని విధంగా మన రాష్ట్రంలో బస్సులపై పాస్సేషను వివరీతంగా చెల్లిస్తున్నారనీయీ విధంగా ఆర్. టి. సి. ఆదాయం ప్రభుత్వ హస్తగతం అవుతూ కార్మికులకు కనీస కోర్కెలు కూడ నెరవేర్చకుండా వాళ్లను నానా కష్టములకు గురిచేస్తున్నారని అన్నారు.

కార్మికుల అనేక సమస్యలపై యిటు ప్రభుత్వం, అటు యాజమాన్యము తమ నిర్లిప్తతను ప్రకటిస్తున్నారని దీనిని ఆర్. టి. సి. సిబ్బంది కార్మికులుహర్షించరని, మినిస్టీరియల్ స్టాఫ్‌అసోసియేషన్ జాయింటు కార్యదర్శి శ్రీ ఎం. నాగేశ్వరరావు, సంఘం అధ్యక్షులు శ్రీ కె. కృష్ణమాచారి, శ్రీ పేర్ని కృష్ణమూర్తి [ఎన్. ఎం. యు] ప్రభృతులు ప్రసంగించారు.

లాంత కాకినాడసబర్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు, శ్రీ పి. ఎన్. ఎన్. రాజు స్వాగతం పలికారు. కాకినాడ సబ్‌ఏరియా మజ్దూర్‌యూనియన్ [ఆర్. టి. సి.] ఎన్నికలు జరిగాయి.

శ్రీ పి. ఎస్. ఎన్. రాజు అధ్యక్షులుగా శ్రీ ఎన్. వి. సూర్యనారాయణరాజు ఉపాధ్యక్షులుగా, శ్రీ సుబ్రహ్మణ్యం కార్యదర్శిగా, శ్రీ శేషనారాయణ, శ్రీ కె. ఎస్. అప్పారావు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. [స్వ.వి.]

## చీరాలలో కుటుంబనియంత్రణ శిక్షణా కేంద్రం

చీరాల, జనవరి 6 : ప్రకాశం జిల్లా పోస్టల్ మహిళా సెంట్రల్ అర్బన్ నైజేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ పథకం క్రింద కుటుంబ నియంత్రణ శిక్షణా కేంద్రానికి శ్రీమతి కె. జయలక్ష్మి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారి కె. సీతాలక్ష్మి [స్థానిక స్త్రీల కళాశాల ఉపన్యాసకులు] ప్రసంగిస్తూ స్త్రీలకు కుటుంబ పనిలో శిక్షణనివ్వటం వల్ల ఆర్థికంగా ఉపయోగపడటమే గాకుండా కళా నిరతి పెంపొందగలదని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, తంతి తపాలా శాఖలోని పురుషులు సహకరించవలసిందిగా కోరారు. ప్రకాశం జిల్లా పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఇలాటి సంక్షేమ పథకం ఇదివరలో రైల్వే శాఖలో ఉన్నదని, పోస్టల్ డిపార్టుమెంటులో ప్రకాశం జిల్లాలోనే ముందుగా దీనిని ప్రారంభించామని, డిపార్టుమెంటు యిచ్చిన రెండు కుట్టు మిషన్లలో ఒక దానితో ఒంగోలులో ఒక కేంద్రం ప్రారంభించబడిందని, చీరాల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని, రెండు సంవత్సరాలలో ఎవరికివారు స్వంత విషను సంపాదించుకొనగలరని ఆశిస్తున్నామని అన్నారు.

చీరాలలో మహాత్మాగాంధి క్లాత్ మార్కెట్‌లో నున్న కార్యాలయంలోను, పేరాలలోని కార్యాలయంలోను డెలివరీ విభాగాలు మంజూరు కాబడినవని ఆయన తెలియజేశారు.

సభకు ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు శ్రీమతి డి. పద్మ అధ్యక్షత వహించారు. కార్యదర్శి కుమారి యు. రాజ్యలక్ష్మి నివేదిక సమర్పించారు. వినోద కార్యక్రమాలతో సభ ముగిసింది. [స్వ. వి.]

## మరపడవల పంపిణీకై 14 మంది జాలర్ల ఎంపిక

నెల్లూరు, జనవరి 6 : నెల్లూరుజిల్లాలో మత్స్య పరిశ్రమాభివృద్ధి కోసం మరపడవలను పంపిణీ చేసేందుకు ఆర్థిక సహాయ సంస్థలు, బ్యాంకులు ఉదారంగా ధన సహాయం చేయాలని జిల్లాకలెక్టరు శ్రీ కె. మురళీధర్ విజ్ఞప్తి చేశారు.

మరపడవల పంపిణీకై వ్యక్తులను ఎంపిక చేసేందుకు డిశంబరు 28 న జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఎంపిక సంఘ సమావేశానికి కలెక్టరు అధ్యక్షత వహించారు.

శిక్షణ పొందిన జాలర్లకు మరపడవలనిచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

14 మంది జాలర్లను సంఘం ఎంపికచేసింది.

ఒక్కొక్క మరపడవ విలువ172000 రూపాయలుంటుంది. ఇందులో 5 శాతం వ్యక్తి భరించవలసి వుంటుంది. మత్స్యశాఖ 15 శాతం, బ్యాంకులు 80 శాతం సొమ్ము సమకూరుస్తాయి.

కృష్ణపట్నం వద్ద ప్రతిపరికి పదు పాయాలు కల్పించేందుకు ఇంగ్లాండ్ సోవర్ సీస్ డెవలప్‌మెంటు ఒక పథకాన్ని మంజూరు చేసిందని రాష్ట్ర మత్స్య సంస్థ ప్లానింగ్ అధికారి శ్రీ జి. పాపారావు వెల్లడించారు.

ఫైబర్ గ్లాస్ పడవల అవశ్యకతనుగురించి సెవన్‌స్టార్ ఎంటర్ ప్రైజెస్‌కు చెందిన శ్రీ వై. కృష్ణమూర్తి వక్కాణించారు.

ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టరు[హైదరాబాద్] శ్రీ పి. పోతురాజు, ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ [నెల్లూరు] శ్రీ జి. మదన్‌మోహన్, ఎస్. సి. అండ్ బి. సి. సంస్థ కార్యదర్శి శ్రీ కె. జి. అప్పారావు, శాసనసభ్యుడు శ్రీ కె. యానాదిరెడ్డి, శ్రీ ఎం. నరసింహారావునాయుడు సమావేశంలో పాల్గొన్నారు. [స్వ. వి.]

## గంటల పంచాంగం

శ్రీ సిద్ధార్థనామ సం. పౌ. బ. సంవత్సరం: 1980వ సం. జనవరి 7 సోమవారం సూర్య: ఉ. సంవత్సరం: రా 10.47, భూఘ.: రా 6.16, వర్షం: సా. 12.14 మొదలు 2.02 వరకు,

1980వ సం. జనవరి 8: మంగళవారం మంగ. షష్ఠి: రా. 1.31, ఉ. ఘ: 24.00, వర్షం: సా. 2.24 మొదలు 4.12 వరకు.

## పెరవలి సమితి సర్పంచుల సమావేశం

తణుకు, జనవరి 6 : పెరవలి సమితిసర్పంచుల సమావేశం పెనుగొండ శాసనసభ్యులు శ్రీ జక్కంశెట్టి అధ్యక్షతన జరిగింది.

పంచాయితీ సాధారణ నిధుల మీద ఆంక్షలు తొలగింపు, అభివృద్ధి కార్యక్రమాలను వివిధ యోగపద్దేటుల్లు చూడాలని పలువురు సర్పంచులు కోరారు.

సహకార సంఘాల్లో బకాయిలున్న రైతులకు కూడా బి. ఎస్. ఎస్. బుజబాలు ఇన్వాలని క్రీయులు పురపర్తి సుబ్బన్న, ఎం. నాగేశ్వరరావు ప్రభృతులు కోరారు.

75 శాతం సబ్సిడీ మీద 150 పశుగ్రాసం ప్లాట్లను వేయించినట్లు పశుపోషణ విస్తరణాధికారి శ్రీ కె. వి. సత్యనారాయణ తెలిపారు.

తహసీల్దారు శ్రీ ఎల్. సత్యనారాయణ, స్టేట్‌బ్యాంక్ బ్రాంచి మేనేజరు శ్రీ పి. ఎల్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తుని తాలూకాలో క్షామ నివారణ కార్యక్రమం

కాకినాడ, జనవరి 6 : తుని తాలూకా దుర్భిక్ష నివారణ సలహామండలి సభ్యుల సమక్షంలో చెద్దాపురం ఆర్. డి. వో. శ్రీ రాజేంద్ర మోహన్ ఈనెల ఇటీవల మాట్లాడుతూ, చిన్న పనుల నిమిత్తం 42 వేల రూపాయలు మంజూరు అయినవని చెప్పారు.

11 మంచినీటి బావుల కోసం లక్షా 8వేలు, రోడ్ల మరమ్మత్తులకు 62 వేలు, కొత్తరోడ్లు వేసేందుకు 72 వేలు పి. డబ్ల్యు. డి.వనుల కోసం లక్షా 26వేల రూపాయలు ఖర్చుచేయరకు ఈ తాలూకాకు మంజూరు చేయబడినవని ఆయన చెప్పారు.

పంచాయితీరాజు అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ ఎం. బాలసుందరరావు, తుని తాలూకా తహసీల్దారు శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి, బి. డి. వో. శ్రీమతి టి. వి. రమణమ్మ ప్రభృతులు కూడా మాట్లాడారు.

## విశ్వనాథ సాహిత్యపీఠంలో కల్పవృక్ష కావ్యగానం

కాకినాడ, జనవరి 6 : విశ్వనాథ సాహిత్య వైశిష్ట్యాన్ని జనసామాన్యానికి అందించే మహా ఉద్యమంలో ఒక భాగంగా వారంవారం విశ్వనాథ సాహిత్య పీఠంలో జరిగే సాహిత్య గోష్ఠిలో పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారు. ఇటీవల శ్రీ పేరాల భరతశర్మ విశ్వనాథ వారి రామాయణ కల్పవృక్షములో సీతా సందర్శనమున్న అంశంపై ప్రసంగించారు.

కల్పవృక్షం నుండి అనేక ఘట్టాలను వారు తమ మధురమైన వ్యాఖ్యాన సరళిలో వివరిస్తూ సీతాతత్వమును విశ్వనాథ వివిధకోణములలో ఎలా చిత్రించారో వివరించారు.

సుందరకాండలో హనుమంతుడు దర్శించిన సీతగూర్చి మనోహరమైన విశ్వనాథ వర్ణనలను శ్రీ శర్మ చదివారు.

రెండు గంటలపేపు సాగిన యీ కార్యక్రమం శ్రోతలను ముగ్ధులను చేసింది.

సభకు శ్రీ వెంపరాల మార్కండేయ నారాయణ శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ సామవేదం శ్రీరామమూర్తి విశ్వనాథ కవితా వైభవాన్ని ప్రశంసించారు. సభకు పలువురు పురప్రముఖులు, పండితులు రావడమేకాక ఆబాలగోపాలం వచ్చి ఆనందిస్తూ ఉన్నారు.

## "రాజోలు తాలూకా సినీ ఎంప్లాయీస్ యూనియన్"

రాజోలు, జనవరి 6: రాజోలు తాలూకా సినీ థియేటర్ల ఉద్యోగులు రాజోలులో సమావేశమై రాజోలు తాలూకా సినీ ఎంప్లాయీస్ యూనియన్‌ను స్థాపించుకున్నారు.

సమావేశానికి శ్రీ అడబాల రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

శ్రీ సిహెచ్. బాబూరావు, శ్రీ అలపీర్రాజు శ్రీ జి. నాగేశ్వరరావు సంఘముయొక్క ఆవశ్యకతను వివరించారు.

తాలూకా ఉద్యోగుల వరిష్ఠులను శ్రీ కె. అప్పలాచార్యులు వివరించారు.

సంఘానికి గౌరవఅధ్యక్షులుగా శ్రీ సిహెచ్. బాబూరావు, అధ్యక్షుడుగా శ్రీ అడబాల రామకృష్ణారావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ అరుమిల్లి జగ్గారావు, కార్యదర్శిగా శ్రీ చెలుబోయిన శ్రీరాములు, సహాయ కార్యదర్శిగా శ్రీ పి. రామారావు, కోశాధికారిగా శ్రీ గొట్టుముక్కల రామరాజు. కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు సూజెళ్ల బ్రహ్మం, నైనాల సూరారావు, బోడాల నరసింహారావు ప్రభృతులు ఎన్నికైనారు. [స్వ.వి]

## లారీ ప్రమాదంలో యువకుని దుర్మరణం

ఇచ్చాపురం, జనవరి 6: డిశంబరు 29న ఇక్కడ జరిగిన సంతబద్ద పుచ్చలదాసుయ్య అనే యువకుడు లారీ క్రింద పడి మరణించాడు.

ఒరిస్సా రాష్ట్రంలోని పాలూరు గ్రామానికి చెందిన ఈ యువకుడు సంతకు వచ్చి తిరిగి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాలీబాల్ పోటీలు

అత్తిలి, జనవరి 6 : పశ్చిమగోదావరి జిల్లా ఆరవల్లి గ్రామంలో జనవరి 16, 17, 18 తేదీలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయి.

శ్రీ యోగి వేమన రాష్ట్ర వాలీబాల్ కమిటీ ఈ పోటీలు నిర్వహిస్తోంది.

వివరాల కోసం వి. రామిరెడ్డి, కరస్పాండెంటు, ఆరవల్లి, తణుకుతాలూకా, ప. గో. జిల్లా అనే చిరునామాకు వ్రాసిపొందవచ్చు.

# అరణ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

43 వ పర్వ

పాతం సంప్రేక్ష్య సుశ్రోణి
కుసుమాన్యవచిన్వతీ
వైదూరాణ్య వర్ణాభ్యాం
పార్శ్వాభ్యా ముపశోభితమ్ 1
ప్రస్ఫుష్టం చాన వద్యాంగే
మృష్టపాటక వర్ణినీ
భర్తారమభి చక్రంద లక్ష్మణం
చాపి సాయుధమ్ 2
బంగారు వెండి తరుకులతో మిల మిల మెరుస్తూన్న ప్రక్కలుగల ఆ జింకను చూచి పువ్వులు కోస్తూన్న సీత ఆశ్చర్యమునూ, ఆనందమునూ పొందినదై భర్తనూ, ఆయుధ పాణిగ మరిదిని రమ్మని కేక పెట్టింది.

అహాయా మాయ చపుః
తం మృగం బాభి వీక్షతే
ఆగచ్ఛ గచ్ఛ శీఘ్రం వై
ఆర్య పుత్ర ! సుపూజిత 3

ఆర్యపుత్రా! మీ తమ్ముడితో సహ త్వరగ రా ! రా! అని మాటమాటికీ బిగ్గరగా పిలుస్తూ ఆ జింకనూ అలాగే చూస్తూంది ఈ లోపల పారిపోతుందేమో అని ఆమె ఉత్కంఠత.

తథాహూతే నరవ్యాఘ్రే
వైదేహ్యారావే లక్ష్మణే
వీక్షమాణ స్తుం తం దేశం
తదా దదృశతుర్మృగమ్ 4

సీత గొంతెత్తి పిలవడం ఆ అన్నదమ్ములు రామలక్ష్మణులు విన్నారు. ఆ వంక చూశారు. వారికంట వింత లేడి పడింది.

[సశేషం]

# నిఘంటువు

7-1-1980 సోమవారం

శా. సం. 1901 పుష్యం — 17

* మేషం : ప్రయాణం ద్వారా సాధ్యపడదు. ప్రతి విషయంలో మీకు నొరవ కన్పిస్తుంది. తెలివితేటలతో చేసిన మార్పులు ఉత్తమ ఫలాలను ప్రసాదింపగలవు.
* వృషభం : ఉద్యోగ వృత్తులు బాగుంటాయి. సజ్జన సాంగత్యము లభింపగలదు. క్రీడారంగ విజయం నిశ్చయం. రాజకీయంగా కృషి రాణించిందనే తృప్తి కనిపిస్తుంది.
* మిథునం : విలాసాలకు కావలసిన ద్రవ్యం అందే సూచనగలదు. వ్యాపారంలో ఆశించిన ధనమిన్నా అధికలాభార్జనగలదు. ఈ మధ్య ఇంతమంచిగా జరిగిన దినమే అట్యం కాలేదను కుంటారు.
* కర్కాటకం : పోర్టులేని వారిని గూర్చి పట్టించుకోకండి! వారిగతి అంతే ! కృషి లోపం చేయకండి. సాహిత్యపరంగా, రాజకీయపరంగా ఆనందం అతిశయించే సంఘటనలుంటాయి.
* సింహం : మాటకు విలువ పెరుగుతుంది. మన్నన సమకూడుతుంది. పదివందిలో ఖ్యాతి పెరుగుతుంది. మీ పెద్దరికం గుర్తింపబడుతుంది.
* కన్య : నూతన వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్య విషయాలలో అనుకూలత లభిస్తుంది. కృషిలో, లోపం కనిపించకపోతే మంచి అవకాశాలు లభించగలవు.
* తుల : చేజిక్కిన అవకాశాలు జారిపోతాయేమో చూచుకోండి. కావలసినంత విశ్రాంతి సమయం.. మీ కార్యక్రమాలకు అంతరాయముండవచ్చు. వ్యతిరేక విషయాలను వినే అవకాశాలుంటాయి.
* వృశ్చికం : రావలసిన డబ్బు అందగలదు. నూతనావకాశాల చేజిక్కించుకోగలరు. సాటి వారితో వాద ప్రతివాదాలుండగలవు.
* ధనుస్సు : మీ కార్యక్రమాలకు అంతరాయాలుండగలవు. మీ వ్యాపారంలో స్తంభన సంభవింపగలదు. సాహిత్య కళారంగాలలో మీకు ప్రగతి కనిపిస్తుంది.
* మకరం : అన్ని [illegible] ఫలితం సామాన్యం ఆదాయం సామాన్యమే. రావలసిన డబ్బు అంతమాత్రమే. శ్రమకు దగిన ఫలితం లభించేదినంగాదు
* కుంభం : కుటుంబ [illegible] శ్రమ కలుగుతుంది. శుభకార్య సంభాషణలు అనుకూలంగా ముగిసే గ్రహానుకూలతలేదు. ఆరోగ్యం కూడా కాపాడుకోవాలి.
* మీనం : సాహసించి చేసిన ఏనిలో లాభం సంభవించగలదు. అధిక వ్యయం కనిపించటంవలన ఆందోళనపడుతారు. ఏమైనా కృషిలోపం చేయకండి. మంచి రోజులు మీకు ముందువున్నవి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

# మాఊరిసమస్య

ఈ క్రింది మా వూరి సమస్య పంపిన వారికి ఒక నెలరోజు పాటు ఆంధ్ర పత్రికి పంపుతాము సౌకర్యాన్ని బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము ఈ సమస్య పోస్టు కార్డుపైన వ్రాతమే వ్రాసి పంపవలెను

### పారుమంచాల

6000 జనాభాకల మా గ్రామంలో బస్ సౌకర్యం లేదు.

పి. షరీఫ్‌మియా, పారుమంచాల, నందికొట్కూరు కూరుతాలూకా, [కర్నూలు]

### కొండమాచుపలె

మాపూరి నుంచి ప్రతి దినమూ వందమంది ప్రయాణికులు వచ్చి వెడుతూ వుంటారు. బస్ సౌక

విజయవాడలో తేంపోలు రాజా పాటశాల పోలింగ్‌బూత్‌వద్ద బారుతీరివున్న వోటర్లు

## ఒంగోలు నియోజకవర్గం కనపర్తి గ్రామంలో పోలింగు బహిష్కరణ

ఒంగోలు, జనవరి 6 : ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంలోని కనపర్తి గ్రామ ప్రజలు నేటి మధ్యాహ్నం 2 గంటలవరకూ వోటింగును పూర్తిగా బహిష్కరించారు. 4146 మంది వోటర్లుగల ఈ గ్రామంలో 7 పోలింగు బూతులు ఏర్పాటు చేశారు.

కొండపి అసెంబ్లీ నియోజకవర్గంలోని కనుమళ్ల గ్రామంలో 47 మంది వోటర్లు మాత్రమే వోటు చేశారు. అక్కడి వ్యవసాయ దారులందరూ పోలింగును బహిష్కరించారు. (స్వ.వి.)

# హైదరాబాదు పాతబస్తీలో మధ్యాహ్నానికే 50 శాతం ఓట్లు పోలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 6 : హైదరాబాదు లోక్‌సభనియోజకవర్గంలోని కార్వాన్, చార్మినార్, యాకుత్‌పూరా, చాంద్రాయణగుట్టు శాసనసభా నియోజకవర్గాలలో ఛార్వార్ పోలింగ్ ముమ్మరంగా జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకే ఈ నాలుగు చోట్లకు 50 శాతం వోట్లు పోలయ్యాయి.

హైదరాబాదు లోక్‌సభనియోజకవర్గంలో పోలింగ్ మధ్యాహ్నానికల్లా మందకొడిగా సాగింది.

నగరంలోగల నల్లగొండ లోక్‌సభా నియోజకవర్గం పరిధిలోని మలక్‌పేట శాసనసభ నియోజకవర్గంలో వోటింగ్ మందకొడిగా ఉంది.

శ్రీమతి ఇందిరా గాంధి పోటీ చేస్తున్న లోక్‌సభ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ మందకొడిగా జరిగినట్లు అక్కడకు వార్తలు వచ్చాయి.

మతకలహాలవల్ల ఒక నెలలోనే రెండు సార్లు కర్ఫ్యూ విధించబడిన పాతబస్తీలో తొలి ఎన్నిక పోలింగ్ జరగడం ఒక ప్రత్యేకతగా భావించబడుతోంది. ముస్లిం స్త్రీలు పరదాలతో బారులు తీరి నిలబడి ఉన్నారు. ఎటువంటి సంఘటనలు జరుగకుండా ఉదయమే వోటు హక్కు వినియోగించుకోవాలనే తహతహ ప్రతివారిలో కనిపించింది. మతకలహాల ముద్ర ఇక్కడ బాగా కనిపించింది. లోగడ ఎన్నికలలో ఈ ప్రాంతంలోఖంతత్వరగా ముమ్మరంగా పోలింగ్ జరుగలేదు.

కమాటిపూరాలో ఒక రికార్డ్ డ్రెస్ కత్తిపోట్లకు గురయ్యిన సంఘటన మినహా పాతబస్తీలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సరిహద్దు భద్రతాదళం, సి.ఆర్.పి. దళాలు, సంచార శకటాలు పహరా తిరుగుతున్నారు.

మత కలహాలు జరిగిన ప్రాంతంలో సాయుధ పోలీసు బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేయబడింది.

## హైదరాబాదు నియోజకవర్గం

కార్వాన్, నల్లకుంట, ముషీరాబాదు పూరాలలో ఉదయం 9 గంటలకు ఓటర్లు పెద్దగా బారులుతీరి నిలబడ్డారు. ఇటీవల కాల్పుల జరిగిన తపూచబ్రా పోలీసు స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రంలో 833 మంది పురుషులకు 115 మంది మొదటి 75 నిముషాలలో వోటు చేశారు. అక్కడ మహిళలు కూడా గంటలో 46 మంది వోటు చేశారు.

కుల్‌షంపూరాలోని ఆరు పంక్షేషను కేంద్రంలోగల ఒక పోలింగ్ స్టేషన్‌లో 907 మంది పురుషులలో 100 మంది, 834 మంది మహిళలలో 91 మంది మొదటి 80 నిముషాలలో వోటు చేశారు. ఇక్కడనే ఉన్నత పాటశాలలోగల పోలింగ్ స్టేషన్‌లో మొదటి 86 నిముషాలలో 898 మహిళలలో 141 మంది వోటు చేశారు.

కుటుంబసభ్యుల వివరాలనుకూడా ఎన్నికల నిర్వహణాధికారులు అడగడంవల్ల పోలింగ్ జాప్యం జరుగుతున్నదని కొందరు కార్యకర్తలు ఆరోపించారు.

సబ్బీగంజాలోని పోలింగ్ స్టేషన్‌లో 826 మంది మహిళలలో 124 మంది మొదటి 95 నిముషాలలో వోటు చేశారు. అక్కడ పురుషులూ, స్త్రీలుకూడా పెద్దగా బారులుతీరి నిలబడి ఉన్నారు ఇవన్నీ ఇటీవల

(మిగతా 3 వ పేజీలో)

# తూర్పుగోదావరిజిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

కాకినాడ, జనవరి 6 : తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఎట్టి అవాంఛనీయ సంఘటనలుజరిగకుండా పూర్తిగా ప్రశాంతంగా నేడు పోలింగ్ జరిగింది. కాకినాడ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నగటున 43 శాతం, ఇందులో కాకినాడలో 50శాతం, పెద్దాపురం, జగ్గంపేట, రెండింటిలోను 30 శాతం చొప్పున, ప్రత్తిపాడులో 45 శాతం, పిఠాపురంలో 52 శాతం, సంపరలో 48 శాతం చొప్పున వోట్లు పోలయాయి.

రాజమండ్రినియోజకవర్గంలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలలో సగటున 55 శాతం అనగా రాజమండ్రిలో 63 శాతం, రామచంద్రపురంలో 60 శాతం, కడియం, ఆనపర్తి, అలమూరులలో ఒక్కొక్కదానిలో 58 శాతం చొప్పున, కొవ్వూరులలో 50 శాతం, బురుగుపూడిలో 45 శాతం వోట్లు పోలయ్యాయి.

అమలాపురం నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 55 శాతం వోట్లుఅనగా అమలాపురంలో60శాతం, ముమ్మడివరంలో 55 శాతం, కొత్తపేట నగరం, రాజోలులో ఒక్కొక్క దానిలో 55 శాతం, అల్లవరంలో 50 శాతం, తాళ్లరేవులో 45 శాతం వోట్లు పోయ్యాయి. ఈ ఎన్నికలలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వచ్చి పేర్లు నమోదు చేసుకొనివెళ్లిన ఆ నకల కాపీ ఇచ్చిన కూడా, వారి పేర్లు వోటర్ల జాబితాలో లేకపోవడం గురించి, అనేకమంది వోటర్లు, కార్యకర్తలు నిరాశాహం చెందారు. శాసనమండలి సభ్యురాలు శ్రీమతి వై. శివరాదేవి. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షులు శాసన సభ్యుడు శ్రీ మల్లాడ స్వామి కూడా తమ అసంతృప్తి వ్యక్తం చేశారు, స్వ. వి.

## ఉండి ప్రాంతంలో 70 శాతం ఓటు పోలు

ఆకివీడు, జనవరి 6 : నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలోని 56 కౌంటర్లలో నూటికి 60 నుండి 70 వరకు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం మందకొడిగా సాగినప్పటికీ, మధ్యాహ్నం నుంచి వేగం పుంజుకుని 70 శాతం వరకు తమ వోటు హక్కు వినియోగించుకొన్నారు.

ఆకివీడులో 95 సం.ల వయసు గల వయోవృద్ధురాలు కళ్లు కనిపించకపోయినా వాలంటీరు సహాయంతో బూత్‌కి వచ్చి వోట చేసింది.

ఉదయం నుండి స్త్రీలు చంటిబిడ్డలను తీసికొని పోలింగు బూత్‌ల వద్ద క్యూలో నిలబడి వోటు చేశారు.

ఆకివీడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. కె. భాషా ఉండి నియోజకవర్గం అంతా పర్యటించి ఏ విధమయిన అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. [స్వ.వి.]

## నరసరావుపేటలో 55 శాతం ఓట్లు

నరసరావుపేట, జనవరి 6 : నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గంలో నరసరావుపేట అసెంబ్లీ విభాగంలో ఈ రోజు జరిగిన ఎన్నికలో 55 శాతం వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకున్నారు.

నరసరావుపేట పట్టణంలోను గ్రామ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి పోలింగు మందకొడిగా ఉన్నా, మధ్యాహ్నం నుండి వేగం పుంజుకుంది. అనేక గ్రామాలలో 70 శాతం పైగా వోట్లు పోలయ్యాయి. స్త్రీలు బారులుతీరి క్యూలో నిలబడి, వోటుచేశారు. శతాధిక వృద్ధురాలైన శ్రీమతి పాట్టి కోటమ్మ [ఉప్పు పాడు] శ్రీమతి లెక్కపోవు పున్నమ్మ [రాఖిపాడు] జేతమక్క ఆలో యిద్దరు వృద్ధులు కూడా తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. ఈ నియోజకవర్గంలో పోటీలోగల 10 మంది అభ్యర్థులు లలో ప్రధానంగా మాజీ కేంద్ర మంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, కిమిత్రవర్గాల అభ్యర్థి శ్రీ సాపురి తీవ్రమైన పోటీ జరిగింది. పోలింగు ప్రశాంతంగా జరుపుటకు నరసారావుపేట ఆర్.డి.ఒ. పర్యవేక్షణలో విస్తృతమైన ఏర్పాట్లు జరిగినవి. ఎటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లువార్తలు రాలేదు. [స్వ.వి.]

## విసుకొండలో 60 శాతం ఓటు

వినుకొండ, జనవరి 6 : వినుకొండ తాలూకాలో పోలింగు ప్రశాంతంగా జరిగింది. దాదాపు 60 శాతం వరకు పోలింగు జరిగింది. స్త్రీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. మాలపల్లెను, మాదిగ పల్లెలు ఎక్కువ భాగం వోటు చేశారు. 90 సంవత్సరాల వయోవృద్ధుడైన హరిజనుడు కల్లాపాలెం అనే గ్రామంలో హస్తం గుర్తుకే వోటు చేసినట్లు మా విలేకరితెలియజేశారు. ముప్పాళ గ్రామంలో ఉభయ వర్గాల మధ్య జరిగిన ఘర్షణ వల్ల సాయంత్రం కొంతమంది వోటర్లు కాల్పులు జరుగుతాయనే భయంతో వోటు వేయడానికి రాలేదు. ఈ గ్రామంలో 1974 ఏప్రిల్ 14న కొలువుల సందర్భంగా కాల్పులు జరిగి 12 మంది చనిపోయారు. గ్రామాలలో రైతులకు పని పత్తిడి ఎక్కువయినప్పటికీ ఎక్కువమంది వోటింగులో పాల్గొన్నారు. ఈ తాలూకాలో అర్హత 18 వేల 425 మంది వోటర్లు ఉన్నారు. [స్వ. వి.]

## చీరాలలో 55 శాతం ఓటు పోలు

చీరాల, జనవరి 6 : దాదాపు పార్లమెంటరీ నియోజకవర్గంలోని చీరాల, పరచూరు శాసన సభా స్థానాలలో నేడు పోలింగు ప్రశాంతంగా జరిగింది.

ఈ రెండు ప్రాంతాలలో ఉదయం నుండి మందకొడిగా సాగిన పోలింగు మధ్యాహ్నానికి 30 శాతం వరకూ జరిగింది. చివరి పోలింగు పూర్తయ్యే సమయానికి చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలో 55 శాతం పరచూరు నియోజకవర్గంలో 50 శాతం వోటు పోలయ్యాయి. [స్వ.వి.]

## అమలాపురంలో

అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గంలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ క్రింది విధంగా వోట్లు పోలయినవి: అమలాపురం— 40 శాతం, అల్లవరం 42 శాతం, నగరం 40 శాతం, ముమ్మిడివరం 45 శాతం, రాజోలు 40 శాతం, కొత్తపేట 35 శాతం, తాళ్లరేవు 25 శాతం. [స్వ. వి.]

# పోలింగ్ సందర్భంగా విజయవాడలో స్వల్ప సంఘటనలు: దాదాపు 60శాతం పోలు

## గ్రామాలలో మహిళల ఆధిక్యత

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జనవరి 6: విజయవాడ లోక్‌సభ నియోజక వర్గంలో దాదాపు 60 శాతం మంది వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకొన్నారు.

విజయవాడ నగరంలో కంటే చుట్టుపక్కల గ్రామాలలో పోలింగ్ ముమ్మరంగా సాగింది. చాలాచోట్ల పురుషులకంటె స్త్రీలు మరుకుగా వోటు వేశారు.

విజయవాడ నగరంలో ఇరుకు చోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది అయితే పోలీసులు పరిస్థితిని సర్దుబాటు చేశారు. గ్రామాల్లో మాత్రం ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు వార్తలు రాలేదు. పీ.వి. ఆర్. స్కూలు వద్ద ఖైదీలు వ్యక్తులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

స్ట్రేట్లిం గుడారాలు పీకి వేయడం, ఆడవారిని బెదిరించడం, స్వచ్ఛంగా వాగ్వివాదాలు సైకిళ్లకు గాలి తీసి వేయడం మున్నగు సంఘటనలు జరిగాయని డి. ఎస్. పి. శ్రీ కె. వెంకటేశ్వర్లు చెప్పారు. మొత్తంమీద చెప్పుకోదగ్గ సంఘటనలు లేవని ఆయన అన్నారు.

22 మొబైల్ పోలీసు బృందాలు, బందోబస్తు ప్రత్యేక విమాన బృందాలు, మూడు ప్లటూన్ బి. ఎస్. ఎస్. దళాలు బందోబస్తు కోసం నియమింపబడి ఉన్నాయి.

జిలాలో పరిస్థితి ప్రశాంతంగా ఉండి, పోలింగ్ జరిగినట్లు పోలీసు అధికారులు తెలియజేశారు.

ఉదయం చాలా మందంగా ఉండి క్రమంగా వోటర్ల సంఖ్య పోలింగ్ స్టేషన్ వద్ద పుంజుకొన్నది. స్టేషన్లు ఎక్కువగా పెట్టడంతో ఎక్కడా పూర్వమాదిరిగా పెద్ద పెద్ద క్యూలు లేవు.

## అవిటి వ్యక్తిచే ఓటు హక్కు వినియోగం

మున్సిపల్ అలిది గృహంవద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో రెండు కాళ్లు లేని నక్కా లక్ష్మయ్య అనే వ్యక్తి సైకిలు బ్రాలిపై వచ్చి తన వోటు హక్కును వినియోగించుకొన్నాడు.

ఈ అరండల్‌పేటలో 80 ఏళ్ల పైబడిన వృద్ధురాలు శోభనాద్రమ్మ పోలీసు హోమ్ గార్డుల సహాయంతో వోటు చేసి వెళ్లింది

మున్సిపల్ ఆఫీసువద్ద భాస్కరరావుపేట వాసుల కోసం ఏర్పాటు చేసిన బూతు వద్ద చాలా పెద్ద పెద్ద క్యూలలో ఉదయం 9.20 గంటలకు వోటర్లు వేచి ఉన్నారు.

ఒక్కొక్క క్యూలో నందుకుపైగా వ్యక్తులు నిలబడి ఉన్నారు. సుమారు పాతికమంది పురుషులు ఒక పిల్లను, చేతిలో మరో పిల్లను పెట్టుకొని క్యూలో నిలబడి ఉండటం కనిపించింది.

మగవారి వరుసలో ఒక కొత్త వ్యక్తి కూడా నిలబడి వోటు వేయడం కోసం నిరీ

(మిగతా 6 వ పేజీలో)

# అన్నవరంలో పోలింగ్ బహిష్కరణ

[స్వకీయ విలేకరి]

బందరు, జనవరి 6 : నల్గొండ నరిపాడ్డులోని జగ్గయ్యపేట శాసన సభా నియోజక వర్గానికి చెందిన అన్నవరం గ్రామంలో 817 వోటర్లు ఉన్నారు. వీరంతా పోలేరు నదిపై వంతెన నిర్మించవలయని, నాగార్జున సాగర్ నీటి పారుదల ఏర్పాటు చెయ్యకుండా ప్రత్యేక భూమి పన్ను వసూలు చెయడానికి నిర్ణయించడాన్ని గురించి నిరసనగా ఎన్నికలు బహిష్కరించి వోటు చేయలేదని అక్కడకు అందిన సమాచారం తెలుపుతోంది.

బందరు సమీపంలోని గూడూరులో వోటర్లు వోటు వేయనందున ఈ సారం త్రం 4 గం.లకు భారీ పెట్టెలతో అధికారులు తిరిగి వెళ్లిపోయినట్లు అక్కడి వాయకులు తెలిపారని వీరరాఘవరావు చెప్పారు. లజ్జబండ కాలువ సమస్య పరిష్కారం కొరకు ఈ గ్రామంలో ఎన్నికల బహిష్కరిస్తామన్న విషయం పాటకులకు విదితమే.

## ఉయ్యూరులో ఉద్రిక్త

ఈ మధ్యాహ్నం కాంగ్రెస్ [ఐ], జనతాల మధ్య ఉద్రిక్త వాతావరణం లేవడంతో సాయుధ పోలీసులు, అధికారులు రంగంలోకి రావడంతో పెద్ద కొట్లాట జరగకుండా అడ్డుకట్ట పడింది. ఈ నియోజక వర్గంలో పోలింగ్ స్టేషన్‌కి వెళ్లే దారికి ఇరువైపుల రెండు గజాలకు ఒక్కొక్క సాయుధ పోలీసులు నిండి పరైన భద్రత పన్న వోటర్లను మాత్రం పోలింగ్ బూత్‌లోనికి వెళ్లనిచ్చారు. ప్రజా విశేషులకుకూడా ఎలక్షన్ కమిషనర్ ఉత్తర్వు చూపినదే అనుమతి భక్తపేడు.

అక్కడి జిల్లా పరిషత్తు స్కూలులోని 11గంటలకు వచ్చి క్యూలోవున్నామని 2.25 గం.లు అయినా తమకు పోలింగ్ బూత్‌లోకి వెళ్లే అవకాశం ఇవ్వడంలేదని, మధ్యలో వచ్చిన వారు వోటు చేసి వెడుతున్నారని 30 మంది మహిళలు విలేకరులకు తెలియజేశారు. వీరే కాక 10 మంది మహిళలు క్యూలో ఉండి విసిగి వేసారి ఇంటికి తిరిగి వెళ్లిపోతున్నట్లు కూడా చెప్పారు. ఈ విషయాలు అక్కడి పోలింగ్ అధికారి దృష్టికి తేగా, వారు 12 గం.లకు వచ్చారని, 2.25 గం.లకు వోటుకు అవకాశం ఇవ్వలేదని చెబితే సరైన సమాధానం రాలేదు.

ఈ మహిళలు అందరూ హరిజనులనని చెప్పారు. భక్కడ 872 మహిళలలో 344 మంది 840 పురుషులలో 470 మంది 2.25 గం.లకు వోటు చేశారు.

అరుగొలనులో ప్రత్యేకంగా హరిజనులకు బూత్ ఉంది. అందులో 381 మందికి 279 మంది 2 గం. వరకు వోటు చేశారు. పరోక్ష బూత్‌లో 814 మంది స్త్రీలు 540 మంది, 765 మంది పురుషులకు 4 44 మంది 2.15 గం.లకు వోటు చేశారు.

## పోటీ పోలింగ్ బూత్‌లు

కొచ్చిన్, జనవరి 6: ఏర్పాటులందినియోజక వర్గంలోని పట్టం చేరి, త్రివుని తురా ప్రాంతాలలో ఛాత్ర యువసంఘర్షవాహిని కార్యకర్తలు పోటీ పోలింగు బూత్‌లను ఏర్పాటు చేశారు. పోలీసులు వెంటనే వెళ్లి ఈ బూత్‌లను తీయించి వేశారు.

ఛాత్ర యువ సంఘర్షవాహిని కార్యకర్తలు స్వర్గీయ జయప్రకాశ్‌నారాయన్ సిద్ధాంతాలను బలపరుస్తున్నారు.

వోటర్ల పోలింగులో పాల్గొనరాదని ప్రచారం చేసేందుకు వీరు రాత్రికిరాత్రి ఈ పోటీ పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశారు. భవి ఎన్ని పూరి పేకలు.

తాలుకా సి.పి.ఎం.పరిపాలనను పర్యవేక్షిస్తూ ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని వోటర్లకు ప్రచారం చేయడానికి ఈ పోటీ బూత్‌లు పెట్టామని దుర్గ పిలాయ్ అనే వ్యక్తి చెప్పారు.

## పోటీ చేసే అభ్యర్థి కనీసపు ఖర్చు ఎంత?

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

గుంటూరు, జనవరి 6 : కోస్తా ప్రాంతాల నుంచి లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థి గరిష్ఠ ఎన్నికలఖర్చు లక్ష రూపాయలుగా నిర్ణయించబడినప్పటికీ ప్రధాన పక్షాలనాలికి ఒక్కొక్కరికి దాదాపు ఐదు అక్షరరూపాయల వ్యయం అయినట్లు చెప్పబడుతున్నది. ప్రతి నియోజకవర్గంలో పోటీచూస్తే ఇది చాలా తక్కువనుగ్రహ్య విషయం గురించి ఇలా చెప్పబడుతున్నది.

హెలికాప్టర్ ప్రచారం నిమిత్తం రోజుకు 14 కార్లు, కారుకు కిరాయి, పెట్రోలు, డ్రైవరు జీతం, పారాలు, రోజుకు300 బూతులకు సరుకు మొత్తము రూ.1,26,000[300 × 14 × 30]పోలింగు కాలు, రోజుకు, గుడ్డలు, గోడపత్రాలు రూ. 1,00,000. ఎన్నికలరోజు దాదాపు 1000 ఎన్నికబూత్‌లలో ఒక్కొక్క బూత్‌కు ఆరుగురు రూ. 100 లు చొప్పున రూ.1,00,000 లు. గుంటూరువంటిపెద్ద నగరంలో లోకేషనుల్లు, పైన్ క్రచారాలకు ఖర్చు రూ. 1,00,000. ఇవేకాక నెలనికి నిర్బంధ వేతనాలు, "గుంపులకు" విస్తార మల్లిన ఖర్చులు రూ. 50,000 కలిపి రూ. 4,76,000.

ఈసారి ఎంత తక్కువ ఖర్చు పెట్టినా, రాలుగు అక్షరాలు తక్కువ కాదనుకున్నారు.

ఈ లోకసభ ఎన్నికలలో ఏ పార్టీకి ఇవ్వని స్థాన మెజారిటీరాదు కాబట్టి, ఒకటి, రెండు సంవత్సరాలలో తిరిగి ఎన్నికలు రాగలవు కాబట్టి, ఎన్నికల ఖర్చు గణ్యమైనది కాదు అని ఒక్కగా పోగలదని సూచారంగులపర్తి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

—:o:—

## బ్రహ్మసూత్రములు దిగిషత

గుంటూరు, జనవరి 6 : శ్రీ వి. వి. కె. ఎస్. ఆచార్య స్వామి గుంటూరు రామచంద్రపురం అగ్రహారంలో జనవరి ఒకటి, రెండు తేదీలలో బ్రహ్మసూత్రములు స్త్రీలకు గురించి, విద్యార్థులకు గురించి ప్రవచనద్రామాజులు ప్రసంగించిన సౌకర్యము గురించి ఉపన్యసించారు. [స్వ. వి.]


# గుజరాత్ సేవింగ్స్‌లో సభ్యుడుగా చేరకండి!



ప్రతి స్కీము/స్కీముల ప్రకారం అవసరమైన మీ చందాను వాయిదాలలో చెల్లించలేకపోతే.

సభ్యత్వం పరిమితంగాగల గ్రూపులను, ఒకదాని తరువాత ఒకటిగా మేం ప్రవేశపెడుతాం. మేం పెట్టుకున్న అన్నిటిని అందుకోగానే, గ్రూప్‌లో సభ్యుల్ని చేర్చుకోటం ఆపేసి, డ్రాలు మొదలుపెడతాం.

రాదగిన మొత్తం మనాళ్లపైనే మా ఖర్చులు ఆధారపడిఉంటాయి. కొన్ని నెలలైనంతర్వాత మీరు మానేస్తారు అనుకోండి. అప్పుడు అది మీకూ నష్టమే. దామాషాలో మాకూ నష్టమే. కారణమేమిటంటే సభ్యుడికి రూ.110 -లు ఖర్చు అవుతుంది మాకు. డబ్బు తక్కువ వసూలు అయిందనుకోండి, మరి ఆ నిష్పత్తిలో ఖర్చులు పెరుగుతాయిగదా!

కాబట్టి మీకూ మాకు - ఉభయుల శ్రేయంకోసం, మేం కోరేదేమిటంటే—ప్రతి నెలా 15వ తేదీవరగాని,లేదా అంతకు ముందుగాని సక్రమంగా మీ వాయిదా సొమ్ము చెల్లించండి, లేదా నెలాఖరు రోజులైనాసరే చెల్లించండి.

వాయిదాలు బాకీపడితే లేట్‌ఫీతోనో/లేకుండానో అంతా ఒక్కసారి భాగాలుగా చెల్లించండి మీ డబ్బు. అందువల్ల,మెంబర్‌షిప్ అకౌంట్ రెగ్యులరైజేషన్ దరిమిలా— అడ్వాన్స్‌లోన్—బహుమతులు— కృష్ణా, వెంకటేశ్వర, బాలాజీ, తిరుమల తిరుపతి, శ్రీదేవి భూదేవి, పద్మావతి, మహాదేవి గ్రూపుల రూల్సు ప్రకారం పూర్తి డబ్బు వాపసుల ప్రయోజనాలు పొందటానికి వీలుంటుంది.

[ఎ] మొదటి 10 వాయిదాలవరకు, సభ్యుడు వరుసగా చందాచెల్లించకపోతే వారి సేవింగ్స్‌ను వాపసుపొందే హక్కు కోల్పోతారు.

[బి] 10 వాయిదాలకు మించి చెల్లించి, స్కీం ప్రకారం పూర్తికావాల్సిన వాయిదాల్ని సభ్యులు చెల్లించకపోతే, అప్పుడు వారికి స్కీం కాలం అందుకు మొత్తం సేవింగ్స్‌లో సగం [50శాతం] వాపసు వస్తుంది. అయితే సర్వీస్‌చార్జీలు, లేట్ ఫీజు ఖర్చులు వగైరా మొదటి 10 వాయిదాల మీదవి, ఇంకా దేనికైనా కాలవసిన డబ్బు — అన్నీ మినహాయించుకొని చెల్లిస్తాము,

సభ్యులు, ఏజెంట్ల ప్రయోజనం కోసం గుజరాత్ సేవింగ్స్‌వారిచే జారీ చేయబడింది.

గుజరాత్ సేవింగ్స్

హెచ్. ఓ. 518, కల్బాదేవి రోడ్, బొంబాయి-400 002.

ఆంధ్రప్రదేశ్‌లో 31 శాఖలు. భారత్‌లో అంతా శాఖలు.

CHAITRA-CS-198-TEL


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna. Vijayawada. Phones: 75667 & 75226.

# అరుణాచల్ ప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు వాయిదా

ఇటానగర్, జనవరి 6 : అరుణాచల్ ప్రదేశ్‌లో నేడు జరుగవలసిన వోట్ల లెక్కింపు వాయిదా పడింది. డాపారిజి నియోజకవర్గం లోని బోరాలోబుక్, సెప్పా నియోజకవర్గం లోని పస్సాలలో రెండు పోలింగు కేంద్రాలా లిరిగి పోలింగ్ జరుగుతున్నందున ఈ వాయిదా పడిందని అధికార వార్తలు తెలియజేశాయి. 29 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ సభ స్థానాలలో నేడు లెక్కింపు జరగవలసి ఉంది. ప్రస్తుత నిర్ణయం ప్రకారం లెక్కింపు 7వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని వారు తెలియజేశారు.

అదలా ఉండగా తిరిగి పోలింగ్ ఏర్పాటయిన రెండు కేంద్రాలలోను నేటి మధ్యాహ్నం 11 గంటలకు వోట్లు వేయడం ప్రారంభమయింది.

## మణిపూర్‌లో పోలింగు

ఇంఫాల్, జనవరి 6 : మణిపూర్‌లో ఒకటిన్నర పోలింగు నేడు జరిగింది. ఇక్కడ ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ స్థానానికి, 31 అసెంబ్లీ స్థానాలకు పోలింగు నిర్వహించబడింది.

పోలింగు కేంద్రాలు తెరవడానికి ముందే వోటర్లు పెద్ద సంఖ్యలో వచ్చి క్యూలలో నిలబడ్డారు.

షేమ్‌షాంగ్ నియోజకవర్గంలో సి.పి.ఐ. అభ్యర్థి హత్య వలితంగా పోలింగు వాయిదా వేయబడింది. పోలింగు ప్రశాంతంగానే జరిగింది.

## విజయవాడలో పోలింగ్ సరళి

(1 వ పేజీ తరువాయి)

ప్రేరేపించడం అందరికీ ఆశక్తిని కలిగించింది.

### కొత్తపేటలో సందడి

కొత్తపేట శ్రీనివాసమహాల్, కె.బి.ఎన్. కాలేజి సమీపాన ఆ బజారు మొత్తం ఉదయం 10 గంటలకు మంచి సందడితో పోలింగ్ వాతావరణం కన్పించింది. కొందరు ఎక్కువ బూత్‌లు ఉండటం వల్ల ఇటూ అటూ వెదుక్కుంటూ తిరగాల్సి వస్తున్నదని ఫిర్యాదు చేశారు.

కొత్తూరు తాడేపల్లి, వెంగనేరు ముప్పాళ్ళ గ్రామాల్లో మొదటి రెండున్నర గంటల్లో 300 మంది పురుషులు, 200 మంది మహిళలు వోటు చేశారు.

బ్యాలట్ పేపరు తీసుకొన్న తరువాత సంతకం పెట్టవలసి ఉండటం గ్రామాల్లో చాలా మంది చదువు లేని వారు అయిఉండీ, వేలి ముద్రలు వేయవలసి రావడంతో పోలింగ్ కొంత ఆలస్యమవుతుండటం కన్పించింది.

### అరగంటకు ఒక ఓటు

కె. బి. ఎన్. కాలేజి వద్ద ఒక బూత్‌లో మొదటి అరగంటలో ఒక్క వోటు మాత్రమే పోలు అయింది.

కొండవల్లిలో మధ్యాహ్నం 12 గంటలకు ఒక బూత్‌లో 50 శాతం పైగా వోట్లు పోలయ్యాయి. అదే విధంగా పరిటాల గ్రామంలో కూడా మధ్యాహ్నం 1 గంటకు ఒక బూత్‌లో 721 మంది మహిళలు వోటు చేయవలసి ఉండగా, 425 మంది వోటు చేశారు.

### కంచికచర్లలో మహిళల అధిక్యత

కంచికచర్ల గ్రామంలో మధ్యాహ్నం 1 గంట వేళకు పురుషులు 45, శాతం మహిళలు 50 శాతం వోటు చేశారు.

గుంటూరుజిల్లా పెదవడ్లపూడిలో ఒక పోలింగ్ బూత్‌వద్ద మహిళా వోటర్లు

# రాష్ట్రంలో మందకొడిగా పోలింగ్

హైదరాబాదు, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్‌లోని నలభయి రెండు లోక్ సభా స్థానాలకు నేడు మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా జరిగిందని, అంతే కొన్ని ప్రాంతాల్లో భారీయెత్తున జరిగిందని వార్తలు వచ్చాయి.

హైదరాబాదు పాతబస్తీలో జరిగిన ఒక కత్తిపోటు సంఘటన మినహా రాష్ట్రంలో పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

గుంటూరులో భారీగానూ, యితర పట్టణ కేంద్రాలలో ఒక మాదిరిగానూ పోలింగ్ జరిగినది.

రాష్ట్రంలో నేడు పోటీలో వున్న కీలక వ్యక్తి ఇందిరాకాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి. ఆమె మెదక్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

రాష్ట్ర శాసనసభలో జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి ప్రభృతులు శ్రీమతిగాంధితో పోటీ చేస్తున్నారు. ఇందిరా కాంగ్రెస్‌ను వ్యతిరేకించే ముఖ్య వ్యక్తులన్నీ శ్రీ జైపాల్‌రెడ్డిని బలపరుస్తున్నాయి.

ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞురాలు శ్రీమతి శకుంతలాదేవి కూడా మెదక్ నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె బొంబాయిలోని ఒక నియోజక వర్గంలో కూడా పోటీలోవున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మూడు కోట్లఅయిదు లక్షల మంది వోటర్లు నేటి పోలింగ్‌లో పాల్గొనవలసి వున్నది. వోటర్లలో పురుషుల కన్నా స్త్రీలే ఎక్కువ మంది ఉన్నారు.

మాజీ ప్రధానితో బాటు, యిద్దరుమాజీ ముఖ్యమంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావు కూడా నేటి ఎన్నికలో వున్నారు.

నరసరావుపేట నుంచి పోటీ చేస్తున్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో తొమ్మిదిమంది ఇండిపెండెంట్లు పోటీలో వున్నారు. అందులో ఒకరు— శ్రీ బ్రహ్మానందరావు— లోకదళ్ నాయకత్వాన గల నాలుగు పక్షాల కూటమి బలపరుస్తున్నది.

శ్రీ పి.వి. నరసింహారావు తిరిగి హనుమకొండ నియోజక వర్గం నుంచే పోటీచేస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఇందిరాకాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు. ఒక కాంగ్రెస్ [యు] అభ్యర్థి, ముగ్గురు ఇండిపెండెంట్లు ఆయనతో పోటీలో వున్నారు.

నేడు వోటర్ల తీర్పు కోరుతున్న వారిలో మరి కొందరు ప్రముఖులు: శ్రీ ఎన్.జి.రంగా [ఇందిరాకాంగ్రెస్, గుంటూరు], కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు [జనతా— విజయవాడ], లోకదళ్‌నాయకుడు శ్రీ గౌతులచ్చన్న [శ్రీకాకుళం], శ్రీ భాట్టం శ్రీరామమూర్తి [రాష్ట్ర శాసన సభలో కాంగ్రెస్ [యు] ప్రతిపక్షనాయకుడు, విశాఖపట్నం], శ్రీ ఎన్. రాజశేఖర రెడ్డి [కమ్యూనిస్ట్ పార్టీ, జాతీయమండలి కార్యదర్శి— అనంతపురం]

### పోలింగ్ తీరు

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, నెల్లూరు, విజయవాడ నియోజక వర్గాలలోని గ్రామీణ ప్రాంతాలలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమయిందని యిక్కడకు వార్తలు అందాయి. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నది.

మెదక్ పట్టణంలో పోలింగ్ చురుకుగా సాగింది. ఎనిమిది వందల ఇరవయి తొమ్మిది మంది స్త్రీ వోటర్లున్న ఒక పోలింగ్ కేంద్రంలో తొలి ఆర్నెగంటలో అరవయి నలుగురు స్త్రీలు వోటు చేశారు. వోటు చేశారు. ఎనిమిది వందల నలుగురు పురుష వోటర్లు గల ఒక పోలింగ్ కేంద్రంలో తొలి నలభయి అయిదు నిముషాల్లో వందమంది వోటు చేశారు.

ఇటీవల అల్లర్లకు గురి అయి, ప్రస్తుతం రాత్రి వేళల కర్ఫ్యూ కొనసాగుతున్న హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో పోలింగ్ ఒక మాదిరినుంచి చురుకుగా సాగింది.

ముస్లింలు అత్యధికంగా వుండే కర్ఫ్యూ ప్రాంతంలో బురఖాలు వేసుకున్న మహిళలు పెద్ద సంఖ్యలో వోటింగ్‌కు వచ్చారు. పోలీసులు విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

### వెంకటగిరిలో మందకొడి పోలింగ్

తిరుపతి పార్లమెంటరీ నియోజక వర్గానికి చెందిన వెంకటగిరి ప్రాంతంలోని అధిక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమయిందని, స్త్రీ వోటర్లు కూడా కొద్ది సంఖ్యలో కనిపించారని పోలింగ్‌కేంద్రాలు విర్మానుష్యంగా కనిపించాయని వెంకటగిరి నుంచి ఆంధ్ర పత్రిక నిలేఖరి తెలియజేశారు.

### భద్రాచలంలో

భద్రాచలంలో నేడు పోలింగ్ ప్రారంభమయిన తర్వాత మొదటి గంటలో సెక్టార్ పోలింగ్ కేంద్రాలలో ఎనిమిది నుంచి పది వోటు మాత్రమే పోలయ్యాయని ఆంధ్ర పత్రిక నిలేఖరి తెలియజేశారు.

### నెల్లూరులో

నెల్లూరు పట్టణంలో నేటి ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభమయింది. పోలింగ్ కేంద్రాల వద్ద వోటర్లు పెద్దసంఖ్యలో కనిపించలేదు. తమ పేర్లు వోటర్ల జాబితాలో లేవని ఎందరో వోటర్లు ఫిర్యాదు చేశారు.

లత్మకూరు శాసనసభా విభాగంలో సుమారు శాతం పోలింగ్ జరిగినట్లు అధికారికంగా తెలియవచ్చింది. జిల్లాలోనివారు ఆరుశాసన సభా నియోజక వర్గాలలో పద్దెనిమిది నుంచి ఇరవయిశాతం వరకు పోలింగ్ జరిగింది.

సమిష్టి మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యుడు, కీర్తిశేషుడు టంగుటూరి ప్రకాశంపంతులు పార్లమెంటరీ కార్యదర్శి అయిన శ్రీ వెన్నెలగంటి రాఘవయ్య సేరు వోటర్ల జాబితాలోలేదు.

గూడూరు తాలూకాలోని గోవిందపల్లి, కొత్తపూడి, సిద్ధవరం గ్రామాలలో వోటర్లు 2 వేలమంది. తమ గ్రామంలో బలింగోపం కల్వపై వంతెన నిర్మాణం జరగలేదని, రోడ్లు బాగుపరచ ఏర్పరచలేదని, సబ్సిడీ అయిన్ త్రి ఏర్పరచలేదని నిరసనగా ఈ రెండు తమ వోటు హక్కును వినియోగించుకోలేదు.

గూడూరు పట్టణంలో పోలింగ్ చాలా మందకొడిగా ఉంది. ఏడువేలమంది వోటర్లు గల బూత్‌లో మధ్యాహ్నం 1 గంటకు పెద్ద మంది మాత్రం వోటు చేశారు. 965మంది స్త్రీ వోటర్లు గల బూత్‌లో ఈ మధ్యాహ్నం 1 గం.కు 71 మంది మాత్రం వోటుచేశారు.

వాకాడులో రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఉదయం 10 గంటలకు వోటు చేశారు. శ్రీ జనార్దనరెడ్డి మాట్లాడుతూ మొత్తం మీద పోలింగ్ శాతం 60నుండి 70 శాతం వరకు ఉంటుందని భావించారు. వాకాడులో ఉదయం 10 గం.లకు 30శాతం వోట్లు పోలయ్యాయి.

నెల్లూరు పట్టణంలో లేబర్ కాలనీలో పోలింగ్ చాలా మందకొడిగా సాగింది. మొదట అరగంటలో 20 మంది వోటర్లు ఇక్కడ వోటు చేశారు. రావూరులో ఈ మధ్యాహ్నం 1 గం.కు 10 శాతం, ఆత్మకూరులో 40 శాతం వోట్లు పోలయ్యాయి.

# మధ్యప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో పోలింగ్ తీరు

న్యూఢిల్లీ, జనవరి 6 : లోక్‌సభ పోలింగ్ రెండవదశలో 281 నియోజక వర్గాలకు ప్రతినిధుల నెన్నుకొనడానికి నేటి ఉదయం విపరీతమైన చలిలో వోటర్లు మెల్లగా రావడం ఆరంభమయింది.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో కొన్ని నియోజక వర్గాలకు గురువారం నాడు పోలింగ్ జరిగింది. మిగిలిన నియోజక వర్గాలలో నేడు పోలింగ్ జరుగుతోంది.

వోటర్లను భయపెట్టడం, బాలెట్ పెట్టెలు స్వాధీనం చేసుకొనడం జరిగిందనే ఫిర్యాదు లన్నై బాగ్‌పట్‌లోని ఒక పోలింగ్‌బూత్‌లోను, మీరట్‌లో రెండు బూత్‌లలోను ఎన్నికల కమిషన్ ఆదేశంపై నేడు తిరిగి పోలింగ్ జరుగుతోంది.

నేటి పోలింగ్‌లో శ్రీ జగజీవన్‌రాం [సహసారం] శ్రీ చంద్రశేఖర్ [బల్లియా] శ్రీమతి గాంధి [మెదక్] శ్రీ సంజయ్‌గాంధి [అమేథి] ఉన్నారు.

కేంద్ర మంత్రులు శ్రీ శ్యామనందన్ మిశ్రా, హితేంద్రదేశాయి, టి.ఏ. పాయ్‌కూడా నేటి పోలింగ్‌లో ఉన్నారు.

వీరుకాక ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ వీరేంద్రపాటిల్ [బాగల్‌కోట్], శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా [ఉదయపూర్], శ్రీ కేదార్‌పాండే [బేటియా] శ్రీ అబ్దుల్ గఫూర్ [గోపాల్‌గంజ్], శ్రీ దరూగాప్రసాద్ రాయ్ [సిప్సాన్] నేడు రంగంలో ఉన్నారు.

బెంగాల్‌లో జనతా నాయకులు శ్రీ పి. సి. సేన్, డా. కె. ఎల్. రావు [విజయవాడ], శ్రీ పి. జి. మావ్‌లంకర్ [గాంధినగర్], శ్రీ అశోక్ మెహతా [సూరత్] శ్రీ జార్జిఫెర్నాండెజ్ [ముజఫర్‌పూర్] పి. పి. ఐ. నాయకురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్ [కోయంబత్తూరు] మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిర్మయిబోసు [జైమండ్ హార్బర్] ప్రభృతులు ఉన్నారు.

### కొంకర్లుపోయే చలిలో రాజస్థాన్‌లో పోలింగ్ ఆరంభం

రాజస్థాన్‌లో 10 పార్లమెంటరీ నియోజక వర్గాలలోను మరి మూడులోక్‌సభ నియోజక వర్గాలకు చెందిన 13 ప్రదేశాల్లోను నేటి ఉదయం పోలింగ్ ఆరంభమయింది. నేడు మొత్తం 84.19 లక్షల మంది రాజస్థాన్ పోలింగ్‌లో పాల్గొంటున్నారు.

తొలివార్తల ప్రకారం కొంకర్లు పోయే చలివల్ల ప్రజలు ఇండ్లనుండి బయటికి రానందువల్ల ఉదయం పోలింగ్ చాలా మందంగా జరిగింది. రంగంలో 128మంది అభ్యర్థులున్నారు.

నేడు రంగంలో ఉన్నవారిలో కేంద్ర మంత్రి శ్రీ నాథురాంమీర్ధా, మాజీ కేంద్ర మంత్రి శ్రీ సతీశ్‌చంద్ర అగర్‌వాల్, శ్రీ కె. కె. గోయల్ ఉన్నారు.

### దట్టమైన పొగమంచు మధ్య బీహారులో పోలింగ్ ఆరంభం

బీహారులో 54 నియోజక వర్గాలకు ఉదయం 8 గంటలకు పోలింగ్ ఆరంభమయింది. పాట్నాలో ఉదయం మంచు దట్టంగా ఉంది. తర్వాత క్రమంగా తగ్గింది. రాష్ట్రంమొత్తం మీద ఎక్కువ సంఖ్యలో 30 మంది అభ్యర్థులు పాట్నాలో పోటీచేస్తున్నారు. మాజీమంత్రి శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా జనతా తరపున తనస్థానాన్నినిలుపుకొనడానికి పోరాడుతున్నారు.

నేడు బీహారులో జరిగే పోలింగ్‌లోమొత్తం 594 మంది అభ్యర్థులున్నారు. అందు 386 మంది స్వతంత్రులు, 22 మంది మహిళలు ఉన్నారు.

పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి. సైనిక దళాలు కూడా సిద్ధంగా ఉంచబడ్డాయి.

ససారం నుండి నిరంతరాయంగా విజయవంతంగా పోటీచేస్తున్న శ్రీ జగజీవన్‌రాం నేడు ఏడవసారిగా అటవి అభ్యర్థిగా ఉన్నారు. ఇద్దరు స్వతంత్రులు ఆయనకు అనుకూలంగా విరమించారు. శ్రీ రాంకు కాంగ్రెసు[ఐ] అభ్యర్థి శ్రీ మహాబీర్ పాశ్వన్‌కు, లోకదళ్ అభ్యర్థి శ్రీ శివనందన్‌పాశ్వన్‌కు మధ్య ప్రధానంగా పోటీ జరుగుతోంది.

రాష్ట్రంలో మొత్తం 3.97 కోట్ల మంది వోటర్లున్నారు. అంటే 1977 కన్నా 5 లక్షలమంది ఎక్కువ.

### 3 అసెంబ్లీ ఉప ఎన్నికలు

బీహారులోని షికారిపారా, అస్థావన్, భూర్‌లలో నేడు శాసనసభ ఉపఎన్నికలపోలింగ్ కూడా జరుగుతోంది.

నేటి పోలింగ్‌లో శ్రీ సుధలిమాయి, ధనుక్ లాల్‌మండల్, ఏజ్లల్ రహూరాన్ ఉన్నారు.

### ససారంలో ప్రశాంతంగా పోలింగ్ ఆరంభం

ససారంలో ప్రశాంతంగా పోలింగు ఆరంభమయిందని బీహారు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. దయాల్ అన్నారు. ఉదయం 9 వరకు ఎలాంటి దుస్సంఘటనలు జరుగలేదు.

రాష్ట్రంలో మొత్తం 54321 బూత్‌లున్నాయి. అందు 2667 బూత్‌లు తొలిసారిగా హరిజనులకు ప్రత్యేకించబడ్డాయి.

### వెచ్చగా ఎండకాస్తున్నా రాంచీలో పోలింగ్ మందగతి

రాంచీ నుండి అందిన వార్తల ప్రకారం రాంచీ, ఖుంటి[సె.కు] లూహార్‌దగాలో[సె.త] లలో ఉదయం నులివెచ్చని ఎండలో పోలింగ్ ఆరంభమయినా మందంగా సాగింది. రంగంలో 44 మంది అభ్యర్థులున్నారు. జిల్లా ఎన్నికల సమాచారం కేంద్రానికి అందిన వార్తలను బట్టి తొలిగంటలో పోలింగ్ మరీ తక్కువగా ఉంది. దుర్ఘటనలేమి జరుగలేదు.

బిల్లాలోని అతిసున్నితమైన 56 బూత్‌లలో పోలింగ్ న్యాయంగా ప్రశాంతంగా జరిగేందుకు గట్టి చర్యలు తీసుకొనబడ్డాయి.

### బీహారు అంతటా ప్రశాంతంగా పోలింగ్

ఉదయం 11 గంటలకు పాట్నా పోలీసు కంట్రోలు కేంద్రస్థానానికి అందిన సమాచారం ప్రకారం బీహారులో అంతటా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుంది. కార్మికమంత్రి శ్రీ ఫజల్ రహమాన్ పోటీ చేస్తున్న బెట్టియాలో పోలింగ్ మందంగా ఉంది.

### గుంటూరులో పోలింగ్ మందకొడిగా ప్రారంభం

గుంటూరు నుంచి ఆంధ్రపత్రిక ప్రతినిధి యిలా తెలియజేస్తున్నారు:— గుంటూరు పట్టణంలో పోలింగ్ అమిత మందకొడిగా ప్రారంభమయింది. పోలింగ్ కేంద్రాల ఎన్నో స్థానాలలో అయిదారుగురికన్నా ఎక్కువ కన్పించలేదు. పోలింగ్ ప్రారంభమయినపుడు కొన్ని కేంద్రాలవద్ద మధ్యతరగతి మహిళలు, ఎగువ మధ్యతరగతి మహిళలు దాదాపు లేనే లేరు. బాలెట్ పత్రం కవుంటర్‌ఫాయిల్‌పై వోటరు సంతకం, లేదా వేలిముద్ర తీసుకొనే కొత్త పద్ధతివల్ల వోటింగ్ ఆలస్యమవుతున్నది.

అరండల్‌పేట మండలి పోలింగ్ కేంద్రంలోని పురుషుల విభాగంలో డెబ్బయి రెండు సంవత్సరాల వయసు గల శ్రీ కస్తూరి దక్షిణామూర్తి తొలివోటు వేశారు. ఆయన వెంట ఆరు, ఏడుసంవత్సరాల వయస్సుగల యిద్దరు బాలురుగా, పోలింగ్ కేంద్రంలో ఆబాలురు ప్రవేశించడానికి పోలింగ్ అధికారి అనుమతి నిరాకరించారు.

పోలింగ్ కేంద్రం బయట వోటర్ల ప్రారంభ నెంబరు, ఆఖరునెంబరు వెయ్యకపోవడంవల్ల ఆ కేంద్రంలో తమవోటు వుందోలేదో తెలియక యిబ్బందిపడ్డామని పలువురువోటర్లు ఫిర్యాదు చేశారు. వోటర్ల వివియోగంకోసం రిక్షాలు, యితర వాహనాలు అతిస్వల్పంగా తిరుగుతున్నాయి.

### నందిగామలో

నందిగామలో మొదటి రెండు గంటలలో మహిళలు అతి తక్కువ సంఖ్యలో వోట్లు చేశారు. ఉదయం 10—30 గంటల తర్వాత అన్ని పోలింగ్ కేంద్రాలలోను స్త్రీలు బారులుతీరి నిలబడి కనిపించారు. పోలీసు బందోబస్తు బాగా జరిగింది. మొత్తంగా జనతాపార్టీ సతీకాలతోపాటు వాహనాలనుపంపించాయి.











11-1 80 నుండి
న్యూట్రల్‌లో గొప్ప ప్రారంభం!
12—1—80 నుండి 17—1—80 వరకు రోజూ 4 ఆటలు.
వైజాగ్ - పూర్ణాధియేటర్ (డీలక్స్)లో ప్రారంభ ఆకర్షణ
విజయవాడలో విజయవంతంగా ప్రదర్శింపబడి, బ్రాంచీలో కలెక్షన్లు 1,26,567—80లు నమోదుచేసిన తర్వాత.. యిప్పుడు విశాఖ ప్రేక్షకులకు సంక్రాంతి కానుకగా
గన్స్ ఆఫ్ నవరోన్, టెన్ కమాండ్‌మెంట్స్, బ్రిడ్జ్ ఆన్ రివర్ క్వాయ్, మెక్‌ఫాన్ గోల్డ్, టవరింగ్ ఇన్ హెల్నో బెర్నిసరీన్ వంటి సాహసోపేతమైన చిత్రాలు మహాసేనం! భయాశ్చర్య వివశులై నవారికి ప్రారంభం నుండి ఆశ్చర్యానందాలు కలిగించే కొలంబియా పిక్చర్స్ సమర్పించు
ఫోర్స్ 10 ఫ్రమ్ నవరోన్
Force 10 From Navarone
[స్కోప్ & కలర్]
రాబర్ట్ షా, హారిసన్ ఫోర్డ్, ఫ్రాంకో నీరో ఎడ్వర్డ్ ఫాక్స్ మొ.




గ్యారంటీ వస్త్రములకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
విజయవాడ
లక్ష్మీ సిల్క్ హౌస్
లక్ష్మీ డిపార్ట్‌మెంట్ స్టోర్సు
H.C.M.A. Ltd.


# తమిళనాడులో తొలి మూడు గంటలలో 25 శాతం పోలు

మద్రాసు, జనవరి 6 దక్షిణమద్రాసు నియోజక వర్గంలోని రాయపేటలోని ఒక పోలింగ్ కేంద్రంలో ప్రథములుగా వచ్చి తమ వోటు హక్కును వినియోగించుకొనిన వారిలో, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ కూడా ఉన్నారు. డి. ఎం. కె. అధ్యక్షులు శ్రీ ఎం. కరుణానిధి పెంటల్ మద్రాసులోని గోపాలపురంలో వోటు చేశారు.

కేంద్ర మాజీమంత్రి శ్రీ పి. రామచంద్రన్ దక్షిణ మద్రాసులోని శాస్త్రి నగర్‌లోని ఒక పోలింగ్ కేంద్రంలో మొదటిగా వోటు చేసిన వారిలో వున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం కూడా వోటు చేశారు.

తమిళనాడులో నేటి ఉదయం రెండవ తుది వరుస పోలింగ్, సుబ్బులేమీ లేకుండా వుండి స్పష్టంగా కనబడుతున్న ఉదయ సూర్యుని స్వచ్ఛ కాంతులతో కూడిన లేవండతో ప్రారంభం అయింది. మిగిలిన 20 నియోజక వర్గాలలో, నేడు పోలింగుసాగుతున్నది.

నేడు పెనమరతుపట్టి [సేలం జిల్లా] ఉసిలింపట్టి [మధురై జిల్లా] విరువకోడు [కన్యాకుమారిజిల్లా] నియోజక వర్గాలలో అసెంబ్లీకి కూడా ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

నేడు పోటీలో వున్న ప్రముఖులలో జనతా నాయకులు మాజీ కేంద్ర మంత్రి శ్రీ టి. రామచంద్రన్, కిందటి మాదిరిగానే సెంట్రల్ మద్రాసునుంచి, పోటీ చేస్తున్నారు.

దక్షిణ మద్రాసునుంచి శ్రీ ఆర్.వెంకటరామన్ [ఇం. కాం] మదురై నుంచి తమిళనాడు మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. పాలసుబ్రహ్మణ్యం, కోయంబత్తూరునుంచి శ్రీమతి పార్వతీకృష్ణన్ [సి.పి.ఐ.] ప్రభృతులు వున్నారు.

నేడు పోలింగ్ ప్రారంభం అయిన తొలి మూడు గంటలలో, తమిళనాడులోని నేడు ఎన్నికలు జరిగే 20 లోక్‌సభ నియోజక వర్గాల 144.6 లక్షల మంది వోటరులలో సుమారు 25 శాతం మంది తమ వోటు హక్కును వినియోగించుకొన్నారని ఇక్కడికి అందిన వార్తలలో చెప్పడి అయింది.

మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా సాగుతున్నది. మదురై జిల్లాలో అత్యధిక సంఖ్యలో వోటర్లు వచ్చారు. తిరుచినాపల్లిలో ధర్మపురి, తంజావూరు జిల్లాలలో పోలింగ్ చురుకుగా సాగుతున్నది. సేలం, కోయంబత్తూరు జిల్లాలలో ఒక మోస్తరుగా సాగుతున్నది.

మద్రాసు సిటీలోని మూడు నియోజక వర్గాలలో కూడా పోలింగ్ చురుకుగా సాగుతున్నది. కార్మికులు హాయిగా వున్న ప్రాంతాలలోను మురికి వాడలు ఎక్కువగా వున్న ప్రాంతాలలోను జగుబాటు నిమిషాలకి ఇద్దరు నోటర్లు చొప్పున వోటు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రాంతాలలో జగుబాటు నిమిషానికి ఒకరు చొప్పున వోటు చేస్తున్నారు.

స్త్రీ వోటర్లు ఎక్కువ ఉత్సాహం చూపుతున్నారు. అనేక పోలింగ్ కేంద్రాలలో పురుషులకంటె స్త్రీలే హెచ్చుగా వున్నారు.

సిలేషియా ఎన్నికల కమిషన్‌కు చెందిన అయిదుగురు సభ్యుల బృందం బకటిభారత్‌లో ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పరిశీలించుటకు ఇక్కడకు వచ్చి వున్నది. ఈ సభ్యులు నేడు మద్రాసులో, నేడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. తమిళనాడురాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ డి. కె. జోజాను వారు నేడు కలుసుకొంటారు. నేడుపోలింగ్ జరిగే నియోజక వర్గాలు చాలావరకుపట్టణ ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలు.

# బందరులో క్రమంగా వేగం పుంజుకున్న పోలింగ్

[స్వకీయ విలేఖరి]

బందరు, జనవరి 6 : బందరు పార్లమెంటు సీటుకు చెందిన బందరు, మల్లేశ్వరం, ముదినేపల్లి, గుడివాడ అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగ్ ఉదయం మందకొడిగాఉన్నా 11 గంటల నుండి వేగం పుంజుకుంది. అన్ని చోట్లా మహిళలు ముస్తాబయి చిరునవ్వు చిందిస్తూ వచ్చి, ఎండను భరిస్తూ, కష్యాలలో నిలబడి వోటు చేస్తున్నారు. బందరు పట్టణంలో ఈ ఉదయం 9—30 గం.లకు 20 శాతంకంటె ఎక్కువ పోలుకాలేదు. ఒక్కరివార్డు మినహా మిగిలిన వార్డులన్నిటిలోనూ ఇందిరా కాంగ్రెసు—జనతాలమధ్యనే ప్రముఖంగా పోటీ కనబడుతున్నది. బూత్‌వద్ద ఏర్పాడిన పార్టీల ప్రచార శిబిరాలలో తప్ప మిగిలిన పట్టణాలలోను, గ్రామాలలోను ఎన్నికల హడావిడి కనిపించడంలేదు.

పెడనలోని రెండు బూత్‌లలో 1693 వోట్లను ఈ ఉదయం 9.30 గం. లకు 150 మంది మహిళలు, 120 మంది పురుషులు వోటు చేశారు. బల్లిపర్రులో 778 మందికి ఈ ఉదయం 10 గం.వరకు 222 మంది, ముందులూరులో 968కి 10.15 గం.లకి 110మంది, అర్నమూరులో 1455 మందికి 10.30 గం.లకి 320మంది, బంటుమిల్లిలో 1442మందికి 11 గం.లకి 333 మంది వోటు చేశారు.

అన్ని చోట్ల అధికంగా మహిళలు, బలహీన వర్గాలు వోట్లు పోలుచేస్తున్నారు. పడతలో 11.40 గం.లకి ఒక బూత్‌లో 992మందికి 300 మంది, మరోబూత్‌లో 1080 మందికి 320 మంది, ముదినేపల్లిలో ఈ 12 గం.ల వరకు 1988 మందికి 600 మంది, పెదపాలపర్రులో ఈ 12.15 గం.ల వరకు 1992 మందికి 480 మంది తమ వోటుహక్కు వినియోగించుకున్నారు.

అన్నిచోట్ల ఇంద